Published from Ananthapuramu
RNI NO:APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com



శ్రీలక్ష్మి వారాహి దేవి అలంకరణలో భక్తులకు కటాక్షం

లోపలి పేజీలో

అనంతపురము ANANTHAPURAMU | సంపుటి:02 Vol.No.02 | సంచిక:273 Issue No.273 | శనివారం Saturday | జూన్ 28, 2025 28 June 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ Editor: K.Purushothamakumar | పేజీలు :8 Pages 8 | వెల:రూ 3/- Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana



# సమస్య ఏదయినా సత్వరం స్పందించే గుణం

పని ఎంత పెద్దది ఆయినా పెదవివిరుపు చూపకుండా..
అలసత్వం వహిస్తే అరక్షణం కూడా ఆలోచన చేయకుండా..
ప్రజాసమస్యలకే పెద్ద పీట వేస్తూ...
ప్రభుత్వ అజెండానే తమ అజెండాగా..
ఎండయిన వానైనా వరదలైన ,ఋరదయున ,
జడివానైన లెక్కచేయక...
మొక్కవోని దీక్షతో ముందుకు సాగుతూ..
సర్వోన్నతాధికారి అంటేచల్లగా సేద తీరడం కాదంటూ...
లేడి బిగ్ బాస్ గా కె.వెట్రిసెల్వి
ఏలూరు జిల్లా కలెక్టర్ గా ఏడాది పూర్తి

(మత్తే బాబి ప్రజాభూమి స్పెషల్ కరెస్పాండెంట్, ఏలూరు నుంచి)

ఎన్నో సవాళ్లు, మరెన్నో సమస్యలు అయినా లెక్కచేయని మొక్కవోని దీక్ష తో అకుంఠిత దీక్షతో వృత్తి పట్ల నిబద్ధత,నిరంతర ప్రజా సంరక్షణే పరమావధిగా ప్రభుత్వ అజెండానే తమ అజెండాగా వ్యక్తిగత అజెండా అనే మాటకు అనువంత కూడా అవకాశం లేకుండా అన్ని పార్టీలను సమన్వయం చేసుకుంటూ అనునిత్యం ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా పనిచేస్తూ సర్వోన్నతాధికారి అంటే చల్లగా సేద తీరడం కాదని నిరూపిస్తూ ఏలూరు జిల్లా సర్వోన్నతాధికారిగా ఏడాది కాలం పూర్తి చేసుకున్న కలెక్టరమ్మ కె వెట్రి సెల్వి కి ప్రజాభూమి ప్రత్యేక అభినందలు తెలియజేస్తూ ఆమె పాలనపై ప్రజాభూమి అందిస్తున్న ప్రత్యేక కథనం..ఏలూరు జిల్లా కలెక్టర్‌గా





కె.వెట్రిసెల్వి పదవి భాధ్యతలు స్వీకరించి దిగ్విజయంగా ఒక సంవత్సర కాలం గడిచింది,పదవి బాధ్యతలు స్వీకరించిన తొలి రోజు చెప్పినట్లుగానే జిల్లా అభివృద్ధిలో ఆమె కృషి,జిల్లా ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథాన నడిపించే తీరు,



మిగతా 2లో



# గ్లోబల్ టూరిజం డెస్టినేషన్‌గా ఏపీ

గేమ్ చేంజర్ కాబట్టే పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా
ఏ ఇజమూ కాదు టూరిజమే కీలకం
పర్యాటక రంగంలోనే ఎక్కువ ఉద్యోగాలు
పర్యాటక శాఖ సలహాదారుగా యోగాగురూ బాబా రామ్ దేవ్
జీఎఫ్ఎస్టీ టూరిజం కాన్‌క్లేవ్‌కు హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
టూరిజం క్యారవాన్‌లను జెండా ఊపి ప్రారంభించిన ముఖ్యమంత్రి
సీఎం సమక్షంలో రూ.10,329 కోట్ల విలువైన 82 ఒప్పందాలు కుదుర్చుకున్న ఏపీటీడీసీ

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

గ్లోబల్ టూరిజం డెస్టినేషన్‌గా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గేమ్ ఛేంజర్ కాబట్టే పర్యాటక ప్రాజెక్టుల కు పారిశ్రామిక హోదా ఇచ్చామని స్పష్టం చేశారు. శుక్ర వారం విజయవాడలోని మురళీ ఫార్చ్యూన్ హోటల్ లో జరిగిన గ్లోబల్ ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (జీఎఫ్ఎస్టీ) టూరి జం కాన్‌క్లేవ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అన్ని ఇజంల కంటే టూరిజమే మిన్న అని దశాబ్దాల కిందటే తాను చెప్పిన మాట నిజమవుతోందని ముఖ్యమంత్రి అన్నా రు. భవిష్యత్ అంతా పర్యాటక రంగానిదేనని ఆయన అభిప్రా యం వ్యక్తం చేశారు. పర్యాటక రంగం ద్వారానే పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఆస్కారం ఉందని స్పష్టం చేశారు. వెల్‌నెస్, హ్యాపీనెస్ ఫ్యూచర్ డెస్టినేషన్‌గా ఏపీని తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దీనిపై ఆయన మాట్లాడుతూ.."ఆంధ్రప్రదేశ్ పర్యాటక విధానం పెట్టుబడులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దాం. హెల్తీ, వెల్తీ, హ్యాపీ అనే నినాదంతో ముందుకెళ్తున్నాం. ఐటీ, ఉత్పత్తి పరిశ్రమలు, వ్యవసాయం కంటే ఎక్కువ మందికి పర్యాటక రంగం ఉద్యోగాలు కల్పిస్తుంది. పర్యాటక రంగం 20 శాతం వృద్ధి నమోదు చేస్తుంది. ఏపీలో భక్తుల్ని, పర్యాటకుల్ని ఆకట్టుకునేలా కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి ఆలయం ఉంది. శ్రీశైలంతో పాటు మరో 10 ప్రముఖ దేవాలయాలు పర్యాటక సర్క్యూట్‌లో ఉన్నాయి. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, అద్భుతమైన బీచ్‌లు, పురాతత్వ ఆనవాళ్లు కలిగిన ప్రదేశాలు, వెయ్యి కిలోమీటర్ల బీచ్ లైన్, కోనసీమ, హార్సిలీ హిల్స్ ఇలా వేర్వేరు అంశాలు ఏపీకి ఆకర్షణలు. ప్రస్తుతం అఖండ గోదావరి ప్రాజెక్టు చేపడుతున్నాం" అని ముఖ్యమంత్రి అన్నారు.

మిగతా 2లో

# తిరుమల కల్తీ లడ్డూ కేసు... సుప్రీంకోర్టుకు సిట్ నివేదిక

ప్రజాభూమిప్రతినిధి, అమరావతి:-



తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి సిట్ తన విచారణ నివేదికను సర్వోన్నత న్యాయస్థానానికి సమర్పించింది. దర్యాప్తులో వెలుగుచూసిన కీలక అంశాలతో కూడిన ఈ నివేదికను రెండు రోజుల క్రితం సీల్డ్ కవర్‌లో సుప్రీంకోర్టుకు అందజేసింది.ఈ కేసు దర్యాప్తులో ఇప్పటివరకు సాధించిన పురోగతిని, నిందితులు వివిధ న్యాయస్థానాలలో దాఖలు చేసిన పిటిషన్ల వివరాలను సిట్ తన నివేదికలో సమగ్రంగా పొందుపరిచినట్లు తెలుస్తోంది. కేసు విచారణ సజావుగా సాగకుండా నిందితులు సృష్టిస్తున్న అడ్డంకుల గురించి కూడా న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. దర్యాప్తు ప్రక్రియను అడ్డుకునేందుకు నిందితులు ప్రయత్నిస్తున్నారని సిట్ తన నివేదికలో పేర్కొన్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.అంతేకాకుండా, ఈ కేసులో మరిన్ని తీవ్రమైన ఆరోపణలను కూడా సిట్ తన నివేదికలో ప్రస్తావించినట్లు తెలుస్తోంది. నిందితులు సాక్షులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, వారిని బెదిరింపులకు పాల్పడుతున్నారని సిట్ పేర్కొన్నట్టు సమాచారం. ఈ అంశాలను తీవ్రంగా పరిగణించిన దర్యాప్తు బృందం, వాటిని నివేదికలో పొందుపరిచి సుప్రీంకోర్టుకు తెలియజేసింది. సిట్ నివేదికతో ఈ కేసు విచారణ మరింత వేగవంతం అయ్యే అవకాశం ఉందని న్యాయ నిపుణులు భావిస్తున్నారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం .. ఎపిలో భారీ వర్షాలు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-



వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ ను భారీ వర్షాలు ముంచెత్తనున్నాయి. ఉత్తర కోస్తాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు, దక్షిణ కోస్తాంధ్రలో అనేక ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని విశాఖ వాతావరణ శాఖ హెచ్చరించింది. తీరం వెంబడి 50-60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని, మత్స్యకారులు అప్రమత్తంగా వుండాలని సూచించారు. కాగా, వాయువ్య బంగాళాఖాతంలో ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్‌ను అనుకొని ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని విశాఖ వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుతం ఇది 7.6 కిలోమీటర్ల ఎత్తులో ఉందని.. త్వరలో అల్ప పీడనంగా మారే అవకాశం ఉందని చెప్పారు. ఈ ఉపరితల ఆవర్తన ప్రభావంతో రాబోయే 24 గంటల్లో ఉత్తర కోస్తాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని, దక్షిణ కోస్తాంధ్రలో అనేక ప్రాంతాల్లో వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. తీరం వెంబడి 50-60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని, మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

# విద్యాశాఖ కమిషనర్ పై హైకోర్టు ఆగ్రహం

ఎయిడెడ్ స్కూళ్లలో నియామకాలపై హైకోర్టులో విచారణ
కోర్టు ఆదేశాలు పాటించలేదని విద్యాశాఖపై పిటిషన్ దాఖలు
దీనిని కోర్టు ధిక్కరణగా పరిగణించిన న్యాయస్థానం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్‌లో ఎయిడెడ్ విద్యాసంస్థల్లో నియామకాల జాప్యంపై దాఖలైన కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై ఏపీ హైకోర్టు తీవ్రంగా స్పందించింది. గతంలో తాము ఇచ్చిన ఆదేశాలను అమలు చేయడంలో విఫలమయ్యారంటూ పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కేసులో భాగంగా కమిషనర్ విజయరామరాజు వ్యక్తిగతంగా కోర్టు ముందు హాజరు కావాలని శుక్రవారం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.రాష్ట్రంలోని ఎయిడెడ్ పాఠ శాలల్లో



ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియ నిలిచిపోయింది. ఈ నియామకాలు చేపట్టేందుకు వీలుగా తగిన మార్గదర్శకాలతో గ తంలో హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయినప్పటికీ, విద్యాశాఖ అధికా రులు ఆ ఉత్తర్వులను అమలు చేయలేదు. దీంతో సంబంధిత పాఠశాల యాజమాన్యాలు ప్రభుత్వ వైఖరిని సవాలు చేస్తూ హైకోర్టును ఆశ్రయించాయి.

మిగతా 2లో

ప్రజాభూమి

## విద్యాశాఖ కమిషనర్ పై హైకోర్టు ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి

విద్యాశాఖ అధికారులు కోర్టు ఆదేశాలను ఉద్దేశపూర్వకంగానే అమలు చేయడం లేదని, ఇది కోర్టు ధిక్కరణ కిందకే వస్తుందని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఈ వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం, విద్యాశాఖ తీరుపై అసహనం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాల అమలులో జాప్యానికి గల కారణాలను వివరించాలని కమిషనర్‌ను ఆదేశించింది.ఈ నేపథ్యంలో, జులై 11వ తేదీన వ్యక్తిగతంగా కోర్టు విచారణకు హాజరు కావాలని కమిషనర్ విజయరామరాజుకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది.

# సంపాదకీయం

## బాబు విజనరీ...వెనకబడిన ప్రాంతానికి భారీ ప్రాజెక్ట్



సీఎం చంద్రబాబుని అందరూ విజనరీ అని అందుకే అంటారు. ఆయన విజన్ తో చూస్తే మరో పాతికేళ్ళకు ముందే భవిష్యత్తు కనిపిస్తుంది. విభజన తరువాత పరిశ్రమలు ఎక్కడా ఏపీలో లేవని కేవలం వ్యవసాయిక ఆధారిత రాష్ట్రమని అంతా నిట్టూర్చేవారు.అయితే బాబు ఆలోచనతో తన పలుకుబడితో చాలా మంది బడా పారిశ్రామికవేత్తలను ఆకర్షించగలిగారు. ఈ క్రమంలో ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్ నేతృత్వం లోని పతంజలి ఆయుర్వేద సంస్థ ఒక భారీ పరిశ్రమను స్థాపించనుంది. అది కూడా ఉత్తరాంధ్రాలో అత్యంత వెనకబడిన జిల్లాగా ఉన్న విజయనగరం జిల్లా కొత్తవలసలో. ఈ భారీ పరిశ్రమ ఏర్పాటుకు పతంజలి సంస్థ వందల కోట్ల రూపాయలను వెచ్చించనుంది. ఈ పరిశ్రమ కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్తవలస మండలంలోని చినరావుపల్లి గ్రామంలో 172 ఎకరాల భూమిని కేటాయించింది.

ఈ భారీ ఆయుర్వేద పరిశ్రమ స్థాపనతో స్థానికంగా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంటున్నారు. అంతే కాదు ఉత్తరాంధ్రలో భారీ జాతీయ ఆయుర్వేద పరిశ్రమ ఏర్పాటు అంటే ఈ ప్రాంతం కూడా ప్రముఖంగా మారుమోగే అవకాశాలు ఉన్నాయి. ఇక విభజనకు ముందు ఉమ్మడి ఏపీలోనూ విభజన తరువాత ఏపీలోనూ భారీ పరిశ్రమలు ఏవీ విజయనగరం ప్రాంతానికి దక్కలేదు అన్న ఆవేదన అయితే స్థానికంగా ఉంది. ఇపుడు ఆ లోటుని తీర్చే విధంగా చంద్రబాబు విజయనగరానికే ఈ ఆయుర్వేద పరిశ్రమను కేటాయించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. మరో వైపు చూస్తే యోగా గురువు బాగా రాందేవ్ తాను స్థాపించబోయే పరిశ్రమకు సంబంధించిన స్థలాన్ని చూసేందుకు కొత్తవలస వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ బాబుని ఆకాశానికి ఎత్తేశారు. చంద్రబాబు విజనరీ అని కొనియాడారు. బాబు దూర దృష్టి కలిగిన నాయకుడు అన్నారు. ఆయన సహాయ సహకారాల వల్లనే ఈ ప్రాజెక్ట్ రూపుదిద్దుకోబోతోంది అని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వంతో కలసి ఈ ప్రాజె క్ట్ ని తాను ముందుకు తీసుకుని వెళ్తానని ఆయన చెప్పారు. ఇదిలా ఉంటే ఆయుర్వేద రంగానికి మళ్ళీ పాత రోజులు ప్రాభవం వస్తున్న నేపథ్యంలో ఒక జాతీయ స్థాయి భారీ పరిశ్ర మ స్థానికంగా ఏర్పాటుతో విజయనగరం జిల్లా రూపు రేఖలు సమూలంగా మారిపోతాయని అంటున్నారు. అంతే కాదు రానున్న రోజులలో ప్రత్యక్షంగానే కాకుండా పరోక్షంగా కూడా పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు స్థానికులకు దక్కుతాయని అంటున్నారు. ఏది ఏమైనా బాబు బాగా ఇద్దరూ కలసి వెనకబడిన ప్రాంతానికి ఎనలేని మేలు చేస్తున్నారు అని అంతా అంటున్నారు.

## సమస్య ఏదయినా సత్వరం స్పందించే గుణం

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా కార్యక్రమాలను ముందుకు తీసుకువెళుతూ, ఏలూరు జిల్లాలో తన ప్రాధాన్యతలను,జిల్లా సర్వతోముఖభివృద్ధిని వెట్రి సెల్వి మాటలతో కాక చేతలతో చేసి చూపారు,పోలవరం ప్రాజెక్ట్ తన తొలి ప్రాధాన్యత అని తెలిపిన నాటి నుండి ప్రాజెక్టు నిర్మాణం వేగవం తంగా జరగడంలో తన పాత్ర అద్భుతం,ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా పేద ప్రజల ఫిర్యాదులను సత్వరమే పరిష్కారం చూపుతూ చర్యలు తీసుకుంటు న్నారు,ప్రజల సమస్యలను తన సమస్యలగా పనిచేస్తూ ప్రజలచే లేడి బిగ్ బాస్ సూపర్ అనిపించుకుంటున్నారు,ఇక జిల్లాలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటూ జిల్లా సమగ్రాభివృద్ధికై పనిచేసి రాష్ట్రంలోనే ఏలూరు జిల్లాను అత్యుత్తమ స్థాయిలో నిలిపి ముఖ్యమంత్రి చంద్రబాబుతో సైతం శభాష్ అనిపించుకుని ఏడాది కాలం దిగ్విజయంగా పరిపాలన సాగించింది ఏలూరు జిల్లా కలెక్టర్ లేడీ బిగ్ బాస్ కె వెట్రి సెల్వి ప్రజా ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టి ఎంతో కాలంగా చేపలు, రొయ్యల పెంపకంలో వాడుతున్న నిషిద్ధ చికెన్ అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపింది సర్వోన్నతాధికారి చర్యలు బాగున్నా అమలు చేయాల్సిన అధికార యంత్రాంగం అక్రమ సంపాదనకు అలవాటు పడి దొంగచాటుగా తమ అవినీతి కార్యకలాపాలు కొనసాగిస్తూనే ఉన్నారని బహిరంగ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి కానీ కలెక్టరమ్మ కన్నెర్ర చేసి కట్టడి చేసేందుకు కఠిన నిర్ణయాలు తీసుకోవడం కూడా జరుగుతుంది.







అలానే ఎండ వాన వాగు వంక ,జడివాన,బురద రాత్రి పగలు నడి రేయి లోకూడ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారంటే ఆమె పరుగులు పెడుతూ యంత్రాంగాన్ని పరుగులు పెట్టిస్తూ పేద ప్రజలకు నేనున్నానే భరోసా కల్పించడంలో కలెక్టర్ వెట్రి సెల్వి పేదల పాలిట ఈ కరుణామయిలాగా కీర్తింప బడుతుంది, ఏ అధికారి కూడా నిజమైన ఆనందం ఎప్పుడు పొందుతారంటే తమ నిర్ణయాల వల్ల పేద ప్రజల్లో ఆనంద బాష్పలు రాలుతాయో అప్పుడే లభించే ఆనందం,ఆ సంతోషం వేరు, అదే ఇండియన్ అడ్మినిస్ట్రేటీవీ సర్వీస్ అందుకు అక్షర సత్యంగా నిలుస్తోంది కలెక్టరమ్మ కె వెట్రిసెల్వీ, ఇలానే ప్రజా ఉపయోగకరమైన పాలనతో ముందుకు సాగాలని ఆమెకు అభివందనాలు అందిస్తున్నారు ఆ జిల్లా వాసులు...

## గ్లోబల్ టూరిజం డెస్టినేషన్‌గా ఏపీ

మొదటిపేజీ తరువాయి

రియల్ టైమ్‌లో అనుమతులు-స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలుపస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో అత్యుత్తమ పర్యాటక విధానం అమలవుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో పర్యాటక ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇచ్చేందుకు కార్యాచరణ చేపట్టామని అన్నారు. అనుమతుల విషయంలో ఒక్క గంట కూడా వృధా కాకుండా అనుమతులు ఇస్తామని వెల్లడించారు. "రాష్ట్రంలో పర్యాటక ప్రాజెక్టులకు విద్యుత్ సబ్సిడీలు, ఇతర ప్రోత్సా హకాలు అందిస్తున్నాం. పర్యాటక రంగంలో ఏపీ నెంబర్-1 కావాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం. దేశానికి టూరిజం మోడల్‌గా ఏపీ మారాలి. అనుమతులు రియల్ టైమ్‌లోనే లభించేలా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేస్తున్నాం. ఏపీలో ఎలాంటి అవినీతి లేదు. పారదర్శకత, జవాబుదారీతనం ఉంది. ప్రస్తుతం ఏపీలో 3 వేల హోటల్ గదులు అందుబాటులో ఉన్నాయి. వచ్చే నాలుగేళ్లలో వీటిని 15 వేలకు పెరిగేలా చేస్తాం. ఈ రంగంలో ఎంఎస్‌ఎంఈ ప్రాజెక్టులకు మరిన్ని ప్రోత్సాహకాలు ఇస్తాం. ఏపీలో 21 టెంపుల్ సర్క్యూట్లు, 2 బుద్దిస్ట్ సర్క్యూట్లు, 25 థీమాటిక్ సర్క్యూట్లు ఉన్నాయి. బ్రిటీష్ వారు రవాణా కోసం తవ్వించిన బకింగ్ హామ్ కాలువ లాంటి వాటిని కూడా పర్యాటకానికి వినియోగిస్తాం. శ్రీశైలం నుంచి బెంగుళూరు. హైదరాబాద్, చెన్నైలకు కూడా హెలీ టూరిజం ప్రారంభిస్తాం" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పెట్టుబడుల ద్వారా సంపద సృష్టిస్తేనే ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని ఆ తర్వాతే సంక్షేమం, అభివృద్ధి చేయగలమని ముఖ్యమంత్రి అన్నారు. ఐటీ లాగే పర్యాటకాన్ని ప్రమోట్ చేస్తున్నాంమూడు దశాబ్దాల క్రితం ఐటీని ప్రోత్సహించినట్టే ఇప్పుడు పర్యాటకాన్ని ప్రమోట్ చేస్తున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆ సమయంలో ఎవరూ హర్షించక పోయినా ఇప్పుడు ఆ ఫలాలను అందిపుచ్చుకుంటున్నారని సీఎం అన్నారు. "పాతికేళ్ల క్రితం ప్రతి కుటుంబంలో ఒక ఐటీ ప్రొఫెషనల్ ఉండాలని పిలుపునిచ్చా. ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఐటీ నిపుణులు మన తెలుగువాళ్లే ఉన్నారు. వన్ ఫ్యామిలీ ఒన్ ఎంటర్ ప్రెన్యూర్ అనే నినాదం ఇప్పుడు ఇస్తున్నాం. త్వరలోనే ఈ లక్ష్యం కూడా నెరవేరుతుంది. ఇప్పుడు అమరావతిలో క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నాం. దీంతో పాటు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతి కత కూడా విస్తృతంగా అమలు చేయబోతున్నాం. వేర్వేరు మార్గాల ద్వారా వచ్చే డేటాను వీటితో విశ్లేషించి పాలనలో మంచి నిర్ణయాలు తీసుకోవచ్చు. ప్రభుత్వం అందించే 703 పౌరసేవల్లో ప్రస్తుతం 500కు పైగా సేవలు వాట్సాప్ ద్వారా అందిస్తున్నాం. ఆగస్టు 15 తర్వాత అన్ని పౌర సేవలూ వాట్సాప్ ద్వారానే అందుతాయి. ఎవరూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. అనుమతులూ వాట్సాప్ ద్వారానే అందుకోవచ్చు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా యువతకు నైపుణ్యం కల్పించాలని నిర్ణయించాం. విశాఖ, అమరావతి, రాజమహేంద్రవరం, తిరుపతి, అనంతపురంలో ఆర్టీఐహెచ్ లు ఏర్పాటు చేస్తున్నాం. హైదరాబాద్‌లో నా విజన్ ను విశ్వసించి పెట్టుబడులు పెట్టిన వారు సంపదను ఆర్జించారు. ఏపీలో మీ పెట్టుబడి సురక్షితం. ఇప్పుడే పెట్టుబడులు పెట్టండి. ఇప్పుడు కాకపోతే అవకాశం కోల్పోతారు" అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. జీరో పావర్టీ లక్ష్యంగా పీ4 విధానాన్ని అమలు చేస్తున్నామని .. సంపన్నులు, పేదల మధ్య వ్యత్యాసాన్ని తగ్గించేలా కార్యాచరణ చేపట్టినట్టు తెలిపారు. పర్యాటక సలహాదారుగా యోగా గురు బాబా రామ్‌దేవ్య ోగాలో ప్రజల్ని ప్రభావితం చేసినట్టే ఏపీ పర్యాటకాన్ని కూడా బ్రాండింగ్ చేయాలని ప్రముఖ యోగా గురు బాబా రామ్ దేవ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. పర్యాటకం వెల్‌నెస్ కేంద్రాలకు బాబా రామ్‌దేవ్ సలహాదారుగా సేవలు అందించాలని అన్నారు. పతంజలి సంస్థను అగ్రస్థానానికి చేర్చినట్టే ఏపీ పర్యాటక రంగాన్ని మార్కెటింగ్ చేయాలని సూచించారు. "బాబా రామ్ దేవ్ ఏపీ పర్యాటక రంగంలో పెట్టుబడులు తేవటంలో కృషి చేయాలి. ప్రధాని మోదీ కోరిన మేరకు విశాఖలో 11వ అంతర్జాతీయ యోగా డే నిర్వహించి.. గిన్నిస్ రికార్డులు, ప్రపంచ రికార్డులు సాధించాం. అంతకుముందు నెల రోజుల పాటు రాష్ట్రంలో యోగా కార్యక్రమాలు చేపట్టాం. 3 లక్షల మందికి పైగా ఒకే చోట యో గా చేయించి రికార్డు సృష్టించాం. ఏపీలో వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటైతే, యోగా, ఆయుర్వేద, నేచురోపతి అందుబాటులో ఉంటుంది. మదనపల్లిలో ఏర్పాటు చేసే వెల్‌నెస్ సెంటర్‌ను అత్యుత్తమంగా తీర్చిదిద్దాలి, మౌలికసదుపాయాలు కల్పించి ఎక్కువ మంది పర్యాటకులు వచ్చేలా ఏర్పాట్లు చేస్తాం. ప్రస్తుతం ఏపీ ప్రకృతి వ్యవసాయంలో మొదటిస్థానంలో ఉంది. ఆర్గానిక్ ఉత్పత్తుల సర్టిఫికేషన్ కోసం కూడా వెళ్తున్నాం" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. చంద్రబాబు దార్శనిక నేతసీఎంను కొనియాడిన బాబా రామ్‌దేవ్ దేశంలో చంద్రబాబు కంటే దార్శనికత కలిగిన నేత.. ప్రజాహితం కోరే నాయకుడు ఎవరూ లేరని ప్రముఖ యోగాగురు బాబా రామ్ దేవ్ వ్యాఖ్యానించారు.

క్రియేటివిటీ, ప్రొడక్టివిటీ, ప్రొఫెషనలిజం, ఎఫీషియన్సీ లాంటి అంశాలకు చంద్రబాబు కేరాఫ్ అడ్రస్ అని కొనియాడారు. చంద్రబాబు తెలుగు ప్రజలకు దేవుడు పంపిన వరం అంటూ బాబా రామ్ దేవ్ ప్రశంసించారు. ప్రజల కోసం, రాష్ట్రాభివృద్ధి కోసం ఆయన చేసినంత విజన్ మరెవరూ చేయటం లేదన్నారు. అందరికంటే వేగంగా, ముందుగానే ఆలోచిస్తూ చంద్రబాబు తన బయోలాజికల్ వయస్సును రివర్స్ చేశారని అన్నారు. పారిస్ , స్విట్జర్లాండ్, టర్కీ లాంటి దేశాలకు పర్యాటకం కోసం వెళ్తున్న ప్రజలు ఏపీలో ఉన్న పర్యాటక ప్రాంతాలను కూడా గుర్తించాలన్నారు. ఏపీ పర్యాటక రంగాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని రామ్ దేవ్ అన్నారు. పతంజలి సంస్థ హార్సిలీ హిల్స్‌లో ప్రపంచ ప్రమాణాలతో వెల్ నెస్ సెంటర్‌ను ఏర్పాటు చేయనుందని వెల్లడించారు. అలాగే దిండి లాంటి ప్రాంతాల్లో వెడ్డింగ్ క్రూయిజ్ బోట్ లాంటి ప్రాజెక్టు చేపట్టేందుకు ఆసక్తి కనపరుస్తోందన్నారు. భారతీయ సంప్రదాయ వివాహాలు అక్కడ జరిపించేలా డెస్టినేషన్ వెడ్డింగ్ ప్రాజెక్టు చేపడతామని అన్నారు. ప్రభుత్వం అనుమతిస్తే ఏపీ పర్యాటకానికి తాను ప్రచారం చేస్తానని వెల్లడించారు. కార్యక్రమం అనంతరం హరిద్వార్ నుంచి తెచ్చిన పవిత్ర గంగా జలాన్ని సీఎం చంద్రబాబుకు బాబారామ్ దేవ్ అందజేశారు. జీఎఫ్‌ఎస్టీ టూరిజం కాన్‌క్లేవ్‌లో భాగంగా వివిధ పర్యాటక ప్రాజెక్టుల ఒప్పందాలు సీఎం చంద్రబాబు సమక్షంలో జరిగాయి. 82 ప్రాజెక్టులకు సంబంధించి రూ.10,329 కోట్ల విలువైన ప్రాజెక్టులను ఏపీ పర్యాటక అభివృద్ధి సంస్థతో ఆయా సంస్థలు ఒప్పందాలు చేసుకున్నాయి. అనంతరం టూరిజం బ్రోచర్, కాఫీ టేబుల్ బుక్, పర్యాటక ఈవెంట్ల కేలండర్‌ను బాబా రామ్ దేవ్‌తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారు. అంతకుముందు హోటల్ గదులుగా తీర్చిదిద్దిన టూరిజం క్యారవాన్‌లను సీఎం జెండా ఊపి ప్రారంభించారు.



## ఎల్లుండి నిజామాబాద్‌కు కేంద్ర మంత్రి అమిత్ షా రాక

ప్రజాభూమిప్రతినిధి,నిజామాబాద్:-



నిజామాబాద్ జిల్లా రైతులు ఎప్పుడెప్పుడని ఎదురు చూస్తున్న పసుపు బోర్డు ప్రధాన కార్యాలయం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేతుల మీదుగా ఈ కార్యాలయం ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమం కోసం ఆయన ఈ నెల 29వ తేదీన నిజామా బాద్‌లో పర్యటించనున్నారు.

ఈ పర్యటనకు సంబంధించి బీజేపీ వర్గాలు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నాయి. కేంద్ర మంత్రి అమిత్ షా ఈ నెల 29న మధ్యాహ్నం 1 గంటలకు హైదరా బాద్‌లోని బేగంపేట విమానాశ్రయానికి చేరుకుం టారు. అక్కడి నుంచి ఆయన నేరుగా నిజామాబాద్‌లో ఏర్పాటు చేసిన పసుపు బోర్డు ప్రధాన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతారు. జిల్లా రైతుల చిరకాల డిమాండ్‌గా ఉన్న పసుపు బోర్డు కార్యాలయాన్ని ఆయన అధికారికంగా ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారు.

# సగిలేరు గురుకులం మహా గురు కులంలో విలీనం

## దళితుల పిల్లలకు చదువులు దూరం చేసేందుకేనా..?

ప్రజాభూమి పోరుమామిళ్ల :



దారిద్ర్య రేఖకు దిగువనున్న దళిత, గిరిజన,బడుగు బలహీన వర్గాలకు చెందిన పేద పిల్లలకు బంగారు భవి ష్యత్ తో పాటు అధునాతనవసతు లు కల్పించి నాణ్యత ప్రమాణాల తో విద్యను అందించేలక్ష్యంతో నిర్మించిన గురుకుల పాఠశాలలు కలెక్టర్ తీసుకున్న నిర్ణయంతో వారి కి కనుమరుగు కానున్నాయిఅనడం లో అక్షర సత్యం లేకపోలేదు. కడప జిల్లా బి.కోడూరు మండలంలోని సగిలేరు, బ్రహ్మంగారిమఠం లోడాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బాలురగురుకుల పాఠశాలను1983 లో ప్రారంభిం చారు.ఏటా660 మంది బడుగుబల హీన వర్గాలకు చెందిన విద్యార్థులు చేరి వారిభవిష్యత్ కుబంగారుబాట లు వేసుకుని ఉన్నత స్థాయి ఉద్యో గాల్లో స్థిరపడిఉన్నారు. మైదుకూరు నియోజకవర్గం లోని బ్రహ్మంగారి మఠం, బద్వేలు నియోజకవర్గంలో నిబి.కోడూరుమండలంలో నిసగిలేరు గురుకుల పాఠశాలలు 30 సంవ త్సరాలుగా ఎంతో మంది బడుగు బలహీన వర్గాలకు చెందిన పిల్లల ను ఉన్నత స్థాయి లో నిలిపిన ఉన్న స్కూల్ ఇప్పుడు మహా గురు కులంలోవిలీనంఅయిపోతేభవిష్యత్తులో బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల ఉచితగురుకుల విద్య దూరంఅయ్యినట్లేననిఆలిండి యా మానవ హక్కుల సంఘం చీప్ గంగన్న,సెక్రెటరీ పణిరావు,లుమండి పడ్డారు

మానవహక్కుల పరిశీలన

బద్వేలు ఎస్సి నియోజకవర్గంలో ఉన్న ఏకైక ఎస్సి గురుకులపాఠశాల సగిలేరు ను ఆలిండియా మానవ హక్కులసంఘంచీప్,గంగన్న, సెక్రెటరీ పణిరావులు తన బృందంతో పర్యటన చేసి పరిశీలించారు. ప్రిన్సిపాల్, అధ్యాపకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.పాఠశాలఇక్కడి తరలివెళ్ళితేఎస్సీవిద్యార్థులకువిద్య దూరమవుతాదన్నారు.ఇక్కడే కొనసాగాలని కోరారు. లేకుంటేకోర్టు లో పిర్యాదు చేస్తామన్నారు.

బద్వేలునేతలుఏమయ్యారో..?

బద్వేలు, మైదుకూరు నియోజకవ ర్గాలో ఉన్న ఏకైక ఎస్సి గురుకుల పాఠశాలలను విద్యా కమీషనర్ నుండి గాని, ప్రభుత్వం నుండి గాని ఎలాంటి ఆదేశములు లేకపోయినా సగిలేరు,బ్రహ్మంగారి మఠం లలోని గురుకుల పాఠశాలలను తోట్లపల్లి లో నిర్మించిన మహా గురుకులము విలీనం చేసేందుకు కలెక్టర్ నిర్ణయం తీసుకుంటే అడ్డుకునే సాహసం బద్వేలు అధికార, విపక్ష, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, చైర్మన్లు,ఇంచార్జి లు ఏమయ్యారో, ఎక్కడ ఉన్నారో,అడిగే నాధుడే కనిపించడంలేదనే విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి.కనీసంనిలిపేందుకు మాట్లాడే ధైర్యం చేయకపోవడం సిగ్గుపడాల్సిన విషయమన్నారు. ఇంటికో నాయకుడు ఉన్నారు గాని ఏమి తేలేరు గాని,ఉన్నవాటిని కాపాడుకోలేని పరిస్థితులు తేవద్దని పలువురు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈరెండు పాఠశాలలు నిలుపుతారా విలీనం చేయిస్తారో వారికే వదిలి చేస్తున్నారు.

జూలై 2 నుండి మహా గురు కులం

తోట్లపల్లి దగ్గరనిర్మాణం రూపుదిద్దు కున్న మహా గురుకులంలో జూలై 2వ తేదీనుండి తరగతులు ప్రారంభం కానున్నట్లు జిల్లాకలెక్టర్ శ్రీధర్ పేర్కొన్నారు. బ్రహ్మంగారిమఠం మండలం లోనూతనంగాఏర్పాటైన డా.బి.ఆర్.అంబేద్కర్ మహా గురుకులం(బాలు ర) విద్యాలయంలోతరగతులప్రారం భానికి సంసిద్ధత, ఏర్పాట్లు, విద్యా ర్థుల అడ్మిషన్ సంబందిత అంశాల పై చర్చించినారు.960 మంది విద్యా ర్థులకు విద్యా వసతులు కల్పించ గల సామర్థ్యం ఉన్న ఈ బాలుర మహాగురుకులంలో.ఈ విద్యా సంవత్సరానికి గాను 800 మంది విద్యార్థులతో అడ్మిషన్లను పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఇప్పటికే సగిలేరు, బి.మఠం గురుకుల పాఠశాలల పాత భవనాల్లోని 660 మంది విద్యార్థులను కూడా మహా గురు కులంలోకి షిఫ్ట్ చేయడం జరుగు తోందన్నారు. కొత్త అడ్మిషన్లకు సంబంధించి.కౌన్సిలింగ్ ప్రక్రియ కూడా కొనసాగుతొందన్నారు. తరగతుల ప్రారంభం అయ్యే నాటికి మహా గురుకులంలో ఎలాంటి మౌళిక సదుపాయాల కొరత లేకుండా చూడాలన్నారు. ఫర్నిచర్, కిచెన్ సామగ్రి, డైనింగ్ రూమ్, డార్మెటరీ రూమ్స్ లతోపా టు రోడ్లు, విద్యుత్, వాటర్, గ్రీనరీ, ఉద్యాన మొక్కల ప్లాంటేషన్, డ్రిప్ ఇరిగేషన్ తదితర అన్ని రకాల సౌకర్యాలను ఎలాంటి కొరత లేకుండా సమకూర్చాలన్నారు. ఆధునాథనమైన సౌకర్యాలు, నాణ్యమైన విద్యను అందించే మహా గురుకులంలో చేరేందుకు అర్హులైయిన పేద విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. ఇంకనూ ఏవైనా సదుపాయాల పెండింగ్ ఉంటే... జూలై 2 వ తేదీ లోపు సిద్దం చేయాలని సంబంధిత అధికారులను అదేశించారు.

## వేంపల్లి పట్టణంలో పర్యటించిన జిల్లా జడ్పీ సీఈవో ఓబుళమ్మ

ప్రజాభూమి, వేంపల్లె



ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా జడ్పీ సీఈవో ఓబుళమ్మ వేంపల్లి పట్టణంలో పర్యటించారు. స్థానిక పట్టణంలో పారిశుధ్యం పనులపై ఆమె ఆరా తీశారు. పట్టణంలో పారిశుధ్యం అధ్వానంగా ఉందని, వెంటనే పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి తో కలిసి పట్టణంలోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో ఆమె మౌలిక వసతులను పరిశీలించారు. అక్కడ నెలకొన్న సమస్యలను ఆమె పరిశీలించారు. పాఠశాలలో చుట్టూ ప్రహరిగోడ పై, ఆర్వో వాటర్ ప్లాంట్ పై మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి ఆమెతో చర్చించారు. బాలికల ఉన్నత పాఠశాలలో నీళ్ల ట్యాంకు లీకేజీ అవుతోందని దీంతో ఆ నీరు క్లాస్ రూమ్ లల్లో ఉరుస్తోందని, ఈ విషయాన్ని జిల్లా జడ్పీ సమావేశంలో కూడా చర్చించినట్లు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి సీఈఓ ఓబుళమ్మ దృష్టికి తీసుకొచ్చారు. అలాగే మౌలిక వసతులు కూడా కల్పించాలని అన్నారు. నీళ్ల ట్యాంకి ని వెంటనే మరమ్మతులు చేయిస్తామని ఆమె తెలిపారు. నాడు – నేడు కింద కట్టిన కొన్ని గదులు అసంపూర్తిగా ఉన్నాయని, వాటిని కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వ ఆదేశాల మేరకు గదులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే వేంపల్లి లోని జడ్పీ కి సంబంధించిన అద్దె గదులకు కొంత మంది సరిగా అద్దె చెల్లించకపోవడంతో వాటిని కూడా ఆమె పరిశీలించారు. వెంటనే గదులకు అద్దె చెల్లించాలని దుకాణాదారులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, టిడిపి టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, కసిరెడ్డి ఆదినారాయణ రెడ్డి, టంగుటూరి సునీల్, వేమ కుమార్, దక్కా రమేష్, మహమ్మద్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛ ఆంధ్ర స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం లో పాల్గొన్న ఎంపీడీవో జే సుజాత

ప్రజాభూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీమతి జే సుజాతమ్మ ఒంటిమిట్ట పురవీధుల్లో తిరుగుతూ తడి పొడి చెత్త వేరు చేయు విధానంపై ప్రజలకు అవగాహన కల్పించి ఇంటింటా కలియతిరగడం జరిగినది అందులో భాగంగానే ప్రతిదినము ట్యాంకులు యందు క్లోరినేషన్ కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు పారిశుద్ధ్యం పై ప్రజలకు అవగాహన కల్పించి వారి యొక్క ఆయురారోగ్యాలను కాపాడాలని వర్షాకాలంలో కూడా దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి సుధాకర్ కు తెలియజేసినారు కార్యక్రమంలో గ్రీన్ అంబాసిడర్లు అవి సిబ్బంది పాల్గొన్నారు.

## రేఖపల్లి పునరావాస కేంద్రంలో పాకలను నిర్మిస్తున్న వరద బాధితులు

ప్రజాభూమి, వి.ఆర్.పురం



గోదావరి శబరి జీవనదుల ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు, మండలంలోని లోతట్టు గ్రామాల ప్రజలు వరదలు వచ్చే అవకాశం ఉందని భావించి అప్రమత్త మవుతున్నారు. ఈమేరకు వడ్డిగూడెం కాలని వాసులు అప్రమత్తమై రేఖపల్లి పునరావాస కేంద్రంలో కర్రలతో పాకలను నిర్మిస్తున్నారు. ప్రతీ ఏడాది గోదావరి వరదలు సంభవించి లోతట్టు గ్రామాల ప్రజలు పునరావాస కేంద్రాల్లో నానా అవస్తలు పడి మూడునెలలు అష్ట కష్టాలు పడాల్సి వస్తుంది. వరదలు సంభవిస్తే సొంత ఇళ్లు అన్ని నీటమునిగి, ముటా ముల్లె సర్దుకొని, కుటుంబం మొత్తం చాలీ చాలని తాత్కాలిక గుడిసెల్లో కరెంటు లేకుండా, గుడ్డి దీపాలతో, దోమ కాటుతో, ఓరున వర్షంలో కుటుంబం మొత్తం తీవ్ర అగచాట్లు పడతారు వరద బాధితులు. ఈ ఏడాది అధిక వర్షాలు పడతాయని, అలాగే పోలవరం ప్రాజెక్టు వద్ద ఈ సారి నీళ్లను కిందకు వెళ్లనివ్వకుండా నిలుతారని విలీన మండలాల్లో ప్రచారం ముమ్మరంగా సాగుతుండటంతో, లోతట్టు గ్రామాల ప్రజలు భయ బ్రాంతులకు గురవుతున్నారు.

## జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధి గురించి వివరిస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ : శుభం బన్సల్

ప్రజా భూమి, విజయవాడ





శుక్రవారం ఉదయం విజయవాడ లోని మురళి ఫార్చ్యూన్ హోటల్ నందు జరిగిన జీఎఫ్ఎస్టీ టూరిజం కాంక్లేవ్‌లో తిరుపతి జిల్లా సంయుక్త కలెక్టర్ శు భం బన్సల్ పాల్గొని తిరుపతి జిల్లా పర్యాటక రంగం గురించి పి .పి. టి ద్వారా వివరిస్తూ .. గతేడాది తిరుపతి కి టూరిజంలో భాగంగా సుమారుగా 4 కోట్ల మంది విచ్చేయగా అందులో సుమారు 2.6 కోట్ల మంది తిరుమల దర్శనం చేసుకున్నారని తెలిపారు. సెంటిమెంట్ ఎనాలిసిస్ వ్యవస్థ ద్వారా పర్యాటకులు ఎక్కువగా సందర్శిస్తున్న ప్రదేశాలు, వారికి నచ్చిన విషయాలు, అలాగే అభివృద్ధి చేయాల్సిన అంశాలను గుర్తించామని అన్నారు.ఈ విశ్లేషణ ఆధారంగా పర్యాటక అనుభవాన్ని మరింత మెరుగుపరచేందుకు చర్యలు తీసుకుంటున్నామనీ అన్నారు. అంతేకాకుండా పర్యాటక రంగంలో తిరుపతి జిల్లా రాష్ట్రవ్యాప్తంగా ముందంజలో ఉందని మరింత అభివృద్ధి చెందుటకు తగినన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పర్యాటకులకు అధిక ప్రాధాన్యత కల్పించేందుకు కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లాలో పర్యాటక రంగాన్ని రాష్ట్రంలోనే కాకుండా దేశం లోనే ముందంజలో నిలిపేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. అదనంగా, వాట్సాప్ ఆధారిత సూచనలు, వర్చువల్ రియాలిటీ (విఆర్), ఆల్టర్నేట్ రియాలిటీ (ఏఆర్), ఏఐ వంటి సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన అనుభవాలను అందిస్తున్నామని మరియు ఇంటి వద్ద కూర్చొన్న వారు కూడా మన ప్రాంతీయ వారసత్వాన్ని ఈ విధంగా అనుభవించగలుగుతున్నారని తెలిపారు. పర్యాటకుల భద్రత కోసం అత్యవసర %హూూ% ఫీచర్లను కూడా ప్రవేశపెడుతున్నామని అన్నారు. మన రాష్ట్రం భౌగోళికంగా గొప్ప సంపదను కలిగి ఉందని, ప్రాచీన దేవాలయాలు, కోటలు మరియు గౌ. ముఖ్యమంత్రి గారి మార్గదర్శనంలో ప్రారంభమైన కాలానుగుణ అభివృద్ధి కార్యక్రమాలు దీనికి నిలువెత్తు సాక్ష్యాలని, వీటిని నూతన సాంకేతికతతో సమర్పించేందుకు మేము సంకల్పబద్ధంగా పనిచేస్తున్నామని అన్నారు.

## తుపాకులు, కత్తులతో భార్యాభర్తలను బెదిరించి నగలు దోపిడి

### -ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు

### -సంఘటనా స్థలాన్ని పరిశీలించిన క్లూస్ టీం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురంలో అర్ధరాత్రి భార్యాభర్తలను కత్తులు, తుపాకీలు చూపించి బంధించి నగలు దోచుకెళ్లిన ఘటన చోటుచేసుకుంది. హిందూపురం మండలం కిరికెర పంచాయతీ పరిధిలో ఉన్న వెంకటాద్రి లే అవుట్ లో నివాసమున్న నిత్యానంద రెడ్డి ఇంటిలో గురువారం రాత్రి భారీ దోపిడీ జరిగింది. బాధితులు నిత్యానంద రెడ్డి, అతని భార్య కోమల తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం రాత్రి 9 గంటల సమయంలో ఇంటిలో భోజనం చేస్తుండగా కారులో ఐదు మంది దుండగులు వచ్చారన్నారు. అందులో ఒకరు కారులోనే ఉండగా మరో నలుగురు ఇంట్లోకి వచ్చారని తెలిపారు. ఇంట్లోకి వచ్చిన వెంటనే మెడపై కత్తి పెట్టి తుపాకి చూపించి మెడలో ఉన్న బంగారాన్ని లాక్కున్నారని, అనంతరం నిత్యానంద రెడ్డి చేతల కట్టేసి పూజ గదిలో బంధించి తాళం వేశారు. అతని భార్య కోమలను మరో గదిలో బంధించారు. అక్కడే వారి తల్లిదండ్రులు నరసారెడ్డి, లక్ష్మీ దేవమ్మ , చిన్న పిల్లలు ఉండగా వారిని గదిలో కూర్చోమని చెప్పారు. బీరువాలో ఉన్న బంగారు నగలను ఎత్తుకెళ్లారు. అయితే వెళ్తూ ఈ విషయం పోలీసులకు చెబితే మీ కుమారుని చంపేస్తామని హెచ్చరించి వెళ్లారు. వారు వెళ్లిపోయిన కొద్దిసేపటికి బయటికి వచ్చి పూజ గదికి వేసిన తాళం పగలగొట్టడంతో భర్త బయటికి వచ్చాడు. ఆ తర్వాత పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే డిఎస్పీ మహేష్, అప్ గ్రేడ్ సీఐ ఆంజనేయులు, సిబ్బంది సంఘటన స్థలాన్ని తనిఖీ చేసి ఘటన జరిగిన సమీపంలో ఉన్న సిసి ఫుటేజ్ ను పరిశీలించారు. అయితే వచ్చిన వారందరూ హిందీలో మాట్లాడారని, అంతేగాక వారిలో ఒకరిద్దరు మేము వచ్చింది ఎవరినో చంపడానికి, ఎమ్మెల్యే కుమారుడు మాకు తప్పుడు సమాచారం ఇచ్చాడని వారిలో వారు తిట్టుకున్నట్లు బాధితుడు నిత్యానంద రెడ్డి పోలీసులకు తెలిపాడు. సుమారు 25 తులాల బంగారం నగలు ఎత్తుకెళ్లినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దొంగతనం చేసుకొని తిరిగి వెళ్లే సమయంలో ఇద్దరు మహిళలు సంబంధించిన తాళిబొట్లు వెనక్కి ఇచ్చి వెళ్లారు. మిగిలిన చైన్లను దోచుకు వెళ్ళినట్లు బాధితులు తెలిపారు. కాగా ఈ సంఘటనను పోలీసులు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని దర్యాప్తు సాగించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఇకపోతే శుక్రవారం డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం ఇక్కడకి చేరుకుని ఆధారాలు సేకరించింది. ఏదేమైనా గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ తరహా దోపిడీ జరగడం పట్ల స్థానికుల్లో తీవ్ర భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.

## గ్రామ సచివాలయాలలో సర్వర్ ప్రాబ్లమ్ లేకుండా చూడండి

### - ఆమ్ఆద్మి పార్టీ జిల్లా కో ఆర్డినేటర్ రహమతుల్లా

ప్రజాభూమి, వేంపల్లె



గ్రామ సచివాలయాల్లో సర్వర్ ప్రాబ్లమ్ వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆమ్ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లా, కో కన్వీనర్ దాదాపీర్ లు పేర్కొన్నారు. ఈ మేరకు వారు ఆమ్ఆద్మీ పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం తహశీల్దార్ హరినాద్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. సర్వర్ డౌన్ కావడంతో బయోమెట్రిక్, ప్రభుత్వ రేషన్ బియ్యం పంపిణి తదితర అంశాలపైన వారు తహశీల్దార్ దృష్టికి తీసుకొచ్చామన్నారు. గ్రామ సచివాలయలలో వయసు పైపడిన వారికి వేలి ముద్రలు పడని కారణంగా వారి కోసం ఐ బైయోమెట్రిక్ విధానాని ఆన్లైన్ పొందుపరిచే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలని వారు కోరారు. రేషన్ దుకాణాల ద్వారా బియ్యం సక్రమంగా పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ ను వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్ మండలం సభ్యులు గౌస్, షఫీ భాయ్, అహమద్, పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం మెరుగుకు ప్రత్యేక చర్యలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్




జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తుముకుంట పంచాయతీ పరిధిలో పారిశుధ్య మెరుగుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కార్యదర్శి కెంచరాయప్ప తెలిపారు. ఈ మేరకు శుక్రవారం పంచాయతీ పరిధిలో తడి చెత్త, పొడి చెత్త పై ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. అదే విధంగా ప్రజలు ఇళ్లలో ఉత్పత్తి చెత్తను తడి, పొడి చెత్త వేరువేరుగా నిలువ చేసి పంచాయతీ కార్మికులకు అందజేయాలని ఆయన సూచించారు. ప్రజల నుండి సేకరించిన చెత్తను సంపద కేంద్రానికి తరలించడం జరుగుతుందని ఆయన తెలిపారు. పంచాయతీ సుందరీకరణకు ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు.

## రూ. 4.23 కోట్ల నిధులతో నిర్మించిన పూలే అంబేద్కర్ భవన్ మొదటి అంతస్తు ప్రారంభోత్సవం, ఇతర సౌకర్యాల శంకుస్థాపన

**గోదావరి రివర్ ఫ్రంట్ వ్యూ సుందరీకరణ మరియు హేవెలాక్ బ్రిడ్జి అభివృద్ధికి కృషి**

**పార్లమెంట్ సభ్యురాలు దగ్గుపాటి పురందేశ్వరి.**

**ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు)**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం





గోదావరి గట్టు కరెంట్ ఆఫీస్ సమీపంలో పూలే, అంబేద్కర్ భవనం ప్రారంభ కార్యక్రమంలో , ఇతర మౌలిక సదుపాయాలు కల్పన శంఖుస్థాపన కార్యక్రమం లో రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి , ఇతర ప్రజా ప్రతినిధులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత జ్యోతిరావ్ పూలే విగ్రహానికి ప్రజా ప్రతినిధులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ ఎందరో మహనీయులు సమాజ శ్రేయస్సు కొరకు తన జీవితాలను త్యాగం చేసిన మహనీయుల పేర్లను మాత్రమే నామకరణం చేయాలని సుమారు రూ. 4.23 కోట్ల నిధులతో నిర్మించిన భవనానికి పూలే అంబేద్కర్ భవన్ గా నామకరణం చేయడం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ భవనం భవిష్యత్ తరాల వారికి ఆదర్శవంతంగా ఉంటుందని ఆమె తెలియజేశారు. రాజమహేంద్రవరం జిల్లా పర్యాటకానికి మంచి భవిష్యత్తు ఉందని ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. గోదావరి ఫ్రంట్ వ్యూ ను సుందరీకరణం చేయడంతోపాటు బ్రిడ్జి పునర్నిర్మాణానికి అన్ని చర్యలు చేపడతామన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయ్యేంతవరకు అహర్నిశలు కృషి చేస్తామని ఆమె అన్నారు. రాజమహేంద్రవరం సంస్కృతి , మత సామరస్యత కలపోత కలిగి ఉందని, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుని ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖామర్యులను కోరటం జరిగిందన్నారు. హేవలాక్ బ్రిడ్జి బ్రిటిష్ వారు నిర్మించారని, వంద సంవత్సరాలు పూర్తయినందున డి కమిషన్ చేయడం జరిగిందని ఆమె అన్నారు. బ్రిటిష్ వారు ముడి సరుకులు కలకత్తా నుంచి చెన్నై వరకు ఈ బ్రిడ్జి మీద నుంచి తీసుకువెళ్లే వారని దీనికి అంత ప్రాచీన చరిత్ర ఉందని ఆమె తెలియజేశారు. ఈ ప్రాంతంలో టూరిజాన్ని అభివృద్ధి చేయటం వలన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు నగరానికి మంచి ఆదాయం కూడా లభిస్తుందన్నారు. తద్వారా ఇక్కడి ప్రజల జిడిపి వృద్ధిరేటు పెరుగుతుందని ఆమె అన్నారు. పర్యాటక రంగంలో అభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా ఆర్థికంగా బలపడేందుకు, వ్యాపారాలు వృద్ధికి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. 2027 పుష్కరాలు నాటికి అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు పూర్తి చేసి రాజమహేంద్రవరాన్ని టూరిజం స్పాట్ గా ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దుతామని ఆమె అన్నారు. రివర్ ఫ్రంట్ సుందరీకరణ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో దృష్టి కేంద్రీకరించడం జరిగిందని ఆమె తెలియజేశారు. సందర్శనకు వచ్చిన పర్యాటకులు రెండు రోజులు పాటు ఇక్కడే నివాసం ఉంచగలిగితే పర్యాటక రంగం ద్వారా అభివృద్ధి పై దృష్టి పెట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా లో అన్ని రకాలుగా అభివృద్ధి చేయుటకు ఎప్పటికప్పుడు అధికారులతో చర్చించి ఒక ప్రణాళిక తయారు చేసి ఆ మేరకుఅమలు చేసే దిశలో ముందుకు సాగటం జరుగుతుందని, అందుకు కేంద్ర ప్రభుత్వ సహకారం తప్పక ఉంటుందని, ఆమేరకు తన వంతుగా సహకారం అందిస్తామని ఆమె తెలియజేశారు. రివర్ ఫ్రంట్ మీద ఉన్న విగ్రహాలను తొలగించబోమని, వాటిని అక్కడే అందంగా పునః ప్రతిష్టిస్తామని విషయమై నగరవాసులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. పూలే అంబేద్కర్ వంటి భవనాలకు ఆదర్శ పురుషులు పేరుతో ఇటువంటి భవనాలు పేరు పెట్టుకుంటే రాబోయే తరాలకు ఆదర్శంగా ఉంటుందని ఆమె తెలియజేశారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల సామాజిక వర్గాల వారికి సంబంధించి ఇటువంటి కమ్యూనిటీ భవనాలను నిర్మించడం జరుగుతున్నదన్నారు. రివర్ ఫ్రంట్ సుందరీకరణ మరియు హెవెలాక్ బ్రిడ్జి పునః నిర్మాణాన్ని పూర్తిచేసి జాతికి అంకితం చేయనున్నట్లు ఆయన తెలియజేశారు. నగర ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించి పర్యాటకంగా అభివృద్ధి చేయడంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఆయన తెలియజేశారు. ఉభయ గోదావరి జిల్లాలను అనుసంధానం చేస్తూ హెవెలాక్ బ్రిడ్జి వారధిగా ఉంటుందని ఆయన అన్నారు. భవిష్యత్తులో లంక ప్రాంతాలలో టూరిజం స్పాట్లను గుర్తించి అభివృద్ధి చేయటం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

సభకు అధ్యక్షత వహించిన రాజమండ్రి సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) మాట్లాడుతూ అధిక శాతం మధ్యతరగతి దిగువ తరగతి నివసిస్తున్న నగరంలో ఇటువంటి కమ్యూనిటీ హాల్ ఉండటం వలన పెళ్లిళ్లు, శుభకార్యాలు, ఇతర సమావేశాలు నిర్వహించుకోవడానికి అనువుగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. పూలే అంబేద్కర్ భవన్ నిర్మాణానికి ఎంపీ లాడ్స్ నుంచి నిధులు మంజూరు చేయటం శు భపరిణామం అని ఆయన తెలియజేశారు. సచివాలయ వ్యవస్థను సర్దుకుంటూ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ తీసుకురావటం జరుగుతున్నదని ఆయన అన్నారు. తొలుత జ్యోతిరావు పూలే విగ్రహానికి పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందరేశ్వరి, శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం భవనం శంకుస్థాపన చేయడం జరిగింది. కార్యక్రమంలో ఆర్ ఎమ్ సి, ఇతర సమన్వయ శాఖల అధికారులు , స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

ప్రజాభూమి


# మలేరియా కార్యాలయాన్ని జిల్లాకేంద్ర ఏలూరు నుండి ఐటీడీఏ కె.ఆర్ పురం కి తరలించిన అధికారులు

### ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకం గా కలిసిన మలేరియా అధికారులు.

ప్రజాభూమి, జీలుగుమిల్లి



ఏలూరు జిల్లా ఏజన్సీ ప్రాంత గిరిజనుల సౌకర్యాయార్ధం కోసం ఏలూరు జిల్లా కేంద్రం లో ఉన్న మలేరియా కార్యాలయాన్ని శాసన సభ్యులు చిర్రి బాలరాజు చొరవతో అధికారులు ఐటిడిఎ కె.ఆర్ పురంకి కార్యాలయాన్ని తరలించారు.ఏజన్సీ ప్రాంతం లో గిరిజనులు మలేరియా పీడిత రోగులు ఆ వ్యాధికి సంబంధించి మందులకు, చికిత్స నిమిత్తం ఏలూరు వెళ్ళడం ఇబ్బందిగా ఉండడంతో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించి ఎటువంటి నష్టం జరగకుండా మెరుగైన వైద్యం అందేవిధంగా చూడాలని ఆదేశించారు. దీనితో ఐటిడిఎ కి మలేరియా కార్యాలన్నీ తరలించడం తో అధికారులకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ధన్యవాదాలు తెలియజేసారు.అనంతరం జిల్లా మలేరియా అధికారి పి.ఎస్.ఎస్. ప్రసాద్ ఎమ్మెల్యే చిర్రి బాలరాజుని ఆయన కార్యాలయం లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.రాబోవు వర్షా కాలం దృష్ట్యా మలేరియా ప్రబల కుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ఎమ్మెల్యే ని కలిసిన వారిలో ఎంపిహెచ్ఇవో పి.శ్రీనివాసరావు,సబ్ యూనిట్ ఆఫీస్ బుట్టాయిగూడెం నవిష్ బాబు, కురం ప్రసాదు,హెల్త్ అసిస్టెంట్ పి,వెంకటేష్ ఉన్నారు.

# తడి పొడి చెత్త సేకరణకు ప్రజలు భాగస్వామి కావాలి

ప్రజాభూమి, కామవరపుకోట



తడి పొడి చెత్త సేకరణకు ప్రజలు భాగస్వామి కావాలని ఎంపీడీవో పిలుపునిచ్చారు కె.యస్ రామవరం పంచాయతీలో తడి,పొడి చెత్త సేకరణలో ప్రజలు భాగస్వాములు కావాలని కామవరపుకోట మండలం ఎంపీడీఓ ఏమ్.సరళ కుమారి అన్నారు. మండలంలోని కె.యస్ రామవరం గ్రామంలో డీపీఆర్పీ రంగ నాయకమ్మతో కలిసి గ్రామంలో పారిశుధ్యం పనులను పరిశీలించారు.గ్రామములో ఇంటింటికీ,ప్రతి వీధికి తిరుగుతూ గ్రామస్తులకు తడి,పొడి చెత్తపై అవగాహన కల్పించారు.పారిశుధ్య నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యం వహించకుండా పని చేయాలని తెలిపారు.అనంతరం గ్రామంలోని చెత్త నుండి సంపద కేంద్రను పరిశీలించి కంపోస్ట్ ఎరువును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి,సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుని భార్యకు భీమా చెక్కును అందజేసిన శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్

ప్రజాభూమి, వేలేరుపాడు



వేలేరుపాడు మండలం ,కొత్తూరు గ్రామానికి చెందిన ఊకె ముత్యాలు అనే వ్యక్తి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ నందు 10,000/రూపాయల పాలసీ తీసుకోవడం జరిగింది . పాలసీ తీసుకున్నాక మూడు నెలల్లోపు అనారోగ్య కారణాలవల్ల మరణించడం తో . మృతుని భార్య సరోజినీకి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు, బీమా డబ్బులు 253,751/ రూపాయలు కొత్తగూడెం డివిజనల్ మేనేజర్ వెంకటాచారి, టిడిపి మండల కన్వీనర్ అశోక్ , జనసేన పార్టీ మండల కన్వీనర్ ఆదినారాయణ ,నార్ల పంచాయతీ సర్పంచ్ మడవి గంగమ్మ ల చేతుల మీదుగా శుక్రవారం అందించారు. ఈ కార్యక్రమంలో డెవలప్మెంట్ ఆఫీసర్ కొవ్వాలా దుర్గా రాంబాబు , ఏజెంట్ పురం జ్యోతి శివజ్యోతి. సత్తుపల్లి మేనేజర్ రామకృష్ణ , ఏజెంట్స్ శోభన్ బాబు , కుంజ ప్రసాద్ , కన్నారావు , తొండ బాలకృష్ణ , తుంగ శ్రీనివాసరావు , ఆఫీస్ సిబ్బంది అసిస్టెంట్ మేనేజర్స్ ప్రసన్న , నరసింహ రావు లు పాల్గొనడం జరిగింది.

# ఉపాధి కూలీల వేతనాలు చెల్లించాలని నిరసన

ప్రజా భూమి, వేలేరుపాడు



ఉపాధి హామీ పూజలకు 9 వారాలుగా వేతనాలు చెల్లించకపోవడంతో వారి పరిస్థితి అగమే గోచరంగా మారిందని శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు ధర్ముల రమేష్ మడివి దుర్గారావు మాట్లాడుతూ 9 వారాలుగా వేతనాలు అందించుకుంటే కూలీలు ఎలా బతుకుతారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉపాధి హామీ నిధులు కేంద్రం విడుదల చేసినప్పటికీ రాష్ట్రం వేరే పథకాలకు మళ్ళించిందేమోనన్న అనుమానం వ్యక్తం చేశారు. ఈ విధంగా గంటపాటు వాహనాలన్నీ నిలిచిపోవడంతో ప్రయాణికులు ఒక ఇంత ఇబ్బందికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# వాగులో ముగ్గురు యువకులు గల్లంతు శోకసముద్రంలో కుటుంబ సభ్యులు....

ప్రజా భూమి, బుట్టాయగూడెం



మండలంలోని మంగయ్యపాలెం పంచాయతీ దండిపూడి సమీపంలోని బైనేరు వాగులో ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. గ్రామంలో శుక్రవారం జరిగిన ఈ సంఘటనతో మృతుల స్వగ్రామం అచ్చయ్యపాలెం లో విషాదఛాయలు అల్లుకున్నాయి. స్థానికుల కథనం ప్రకారం అచ్చయ్య పాలెంకు చెందిన ఐదుగురు యువకులు శుక్రవారం మధ్యాహ్నం వాగులో స్నానానికి దిగారు. అయితే వీరు దిగిన ప్రదేశం దేవరగుండం అనే ఒక లోతైన ప్రాంతం ఉండడంతో స్నానానికి దిగిన ఐదుగురిలో ముగ్గురు గుండంలోతులో గల్లంతయ్యారు. మిగిలిన ఇద్దరు గ్రామస్తులకు సమాచారం అందించడంతో గ్రామస్తులు వెళ్లి మృతదేహాలను వెలికి తీశారు .మృతి చెందిన వారిలో తెల్లం సీతారాముడు, తెల్లం కిషోర్, స్వయానా అన్నదమ్ములు. వీరి తండ్రి ఉపాధ్యాయుడిగా రవ్వారిగూడెంలో ప్రస్తుతం పని చేస్తున్నారు. మృతుల్లో మూడో వ్యక్తి మడి దేవేంద్ర కుమార్ మిగిలిన మృతులిద్దరికీ సమీప బంధువు. ఈ ప్రమాదం బయటపడిన మరో ఇద్దరు యువకులు తెల్లం అరుణ్ కుమార్, సున్నం శివరామ తేజ. వీరిద్దరూ కూడా అచ్చయ్యపాలెం గ్రామానికి చెందిన వారే. యువకుల మరణంతో గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి. సంఘటన వివరాలు తెలుసుకున్న ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు సంఘటన స్థలానికి చేరుకుని, మృతదేహాలను సందర్శించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సంఘటనపై కేసు నమోదు చేసి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జంగారెడ్డిగూడెం తరలించారు.

# ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన రాధాకృష్ణ వేణి

ప్రజా భూమి ముద్దనూరు



స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం రాధాకృష్ణ వేణి మండల అభివృద్ధి అధికారిగా బాధ్యతలు ఈమె వేంపల్లి మండలంలో విధులు నిర్వహిస్తుండగా బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు. మండల అభివృద్ధి కార్యాలయం సిబ్బంది తదితరులు ఆమెకు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. అనంతరం గత కొన్ని రోజులుగా ఇన్చార్జి మండల అభివృద్ధి అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న పరిపూర్ణ అరుంధతి, రాధాకృష్ణ వేణి కి పరిపాలన బాధ్యతలు అందజేశారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో 5 సంవత్సరాలు నిండిన పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు చేయాలి.

### సిడిపివోలు, యంఇవోలు సమన్వయంతో పనిచేయాలి. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



అంగన్వాడీ కేంద్రాల్లోని 5 సంవత్సరాలు నిండిన పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు చేసేందుకు సిడిపివోలు, యంఇవోలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. జీరో ఎన్రోల్మెంట్ కలిగిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, ఐసిడిఎస్ అధికారులతో కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీరో నమోదు ఉన్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అంగన్వాడీ కేంద్రాల్లోని 5 సంవత్సరాలు నిండిన పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు చేసేందుకు కృషిచేయాలన్నారు. ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. హేబిటేషన్ లో పిల్లలు లేరని పేర్కొన్న మండల విద్యాశాఖ అధికారులు, సిడిపివోలు, హేబిటేషన్ లో పిల్లలు లేరని ధృవీకరించి నివేదిక సమర్పించాలని కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. సమావేశంలో ఐసిడిఎస్ పిడి పి. శారద, డిఇఓ యం. వెంకట లక్ష్మమ్మ, మండల విద్యాశాఖ అధికారులు, డిప్యూటీ విద్యాశాఖ అధికారులు, ఐసిడిఎస్ సిడిపివోలు పాల్గొన్నారు.

# "గొర్రెల మేకల పెంపకం దారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది"

### దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



రాష్ట్ర పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన మేకలు, గొర్రెలలో నట్టల నివారణ మందుల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నాడు పెదవేగి మండలం భోగాపురం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రారంభించి గొర్రెలకు నట్టల నివారణ మందులను స్వయంగా అందించారు.ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ మేకలు, గొర్రెలలో నట్టల నివారణకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాన్ని రైతులు, పెంపకం దారులు ప్రతి ఒక్కరు కూడా సద్వినియోగం చేసుకోవాలి అని, ఈ కార్యక్రమంలో జీవాలకు ఔషధాలను పూర్తి ఉచితంగా అందించడం జరుగుతుంది అని స్థానిక పశు సంవర్ధక శాఖ అధికారులను సిబ్బందిని కలిసి వారు కేటాయించిన తేదీలలో వారి జీవాలకు ఈ మందును వేసే కార్యక్రమాన్ని తేదీని నిర్ధారించుకునించుకోవాలని సూచించారు. ఈనెల జూన్ 26వ తేదీ నుంచి జూలై 10వ తేదీ వరకు కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో పశు సంవర్ధక శాఖ ఏలూరు జిల్లా జాయింట్ డైరెక్టర్ సహా పలువురు సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఏలూరులో వైసీపీకి వరుస ఎదురుదెబ్బలు..

### - 25వ డివిజన్‌లోని 30 మందికి పైగా ఎస్సీ నేతలు, కార్యకర్తలు జనసేనలో చేరిక

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో వైసీపీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. 25వ డివిజన్ పరిధిలోని శనివారపుపేట ప్రాంతానికి చెందిన 30 మందికి పైగా వైసీపీకి చెందిన ఎస్సీ సామాజికవర్గ నాయకులు, కార్యకర్తలు జనసేనలోకి చేరారు. వీరిని జనసేన పార్టీ నాయకులు, ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ చేరికల కార్యక్రమం జనసేన నాయకులు దేవరపల్లి రత్నబాబు ఆధ్వర్యంలో జరిగింది. గవరవరం, గవరవరం చెరువు గట్టు, ఇందిరా కాలనీ వంటి ప్రాంతాలకు చెందిన దేవరపల్లి శ్రీను, బొకినాల నాగేంద్ర, దుక్కిపాటి శేషు, గురింతపల్లి శ్రీను, మత్తే సుబ్రహ్మణ్యం, షేక్ షరీఫ్, కూచిపూడి అనుపమ, జమ్మలమడుగు తేరేజమ్మ, భీమడోలు సునీత, కూచిపూడి రాణి, శేషాద్రి, తిరుమలశెట్టి మల్లీశ్వరి, తిరుమలశెట్టి సంజీవ రావు, కర్రి బసవరాజు తదితరులు జనసేన కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ "జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు, రాష్ట్రానికి అభివృద్ధి తేవాలన్న దృఢ సంకల్పం ప్రజల మనసులను ఆకర్షిస్తున్నాయి. శనివారపుపేట నుండి వచ్చిన ఈ నాయకులు కూడా అదే స్ఫూర్తితో పార్టీలో చేరారు. సామాన్య కార్యకర్తలకూ గుర్తింపు లభించే జనసేనలో చేరికలు రోజురోజుకీ పెరుగుతున్నాయి" అని పేర్కొన్నారు. వైసీపీ పాలనలో ప్రజా సమస్యలపై విరక్తి వ్యక్తం చేసిన కొత్తగా చేరిన నాయకులు. "వైసీపీలో అవినీతి, ప్రజల పట్ల నిర్లక్ష్యమే రాజ్యంగా మారింది. అందుకే చిత్తశుద్ధితో ప్రజలకు సేవ చేసే జనసేనలో చేరాలని నిర్ణయించుకున్నాం" అని వెల్లడించారు. చేరికల కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జి దోనేపూడి లోవరాజు, జనసేన నాయకులు కొనికి మహేష్, వాసా సాయి, షేక్ ఖాసీం, పలువురు మహిళా కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. ప్రజల్లో ఆదరణ పొందుతున్న జనసేన నాయకుడు రెడ్డి అప్పలనాయుడు చేస్తున్న సేవా కార్యక్రమాలే పార్టీలో చేరేందుకు ప్రేరణగా నిలిచినట్లు కార్యకర్తలు పేర్కొన్నారు.

# వనవాసి కళ్యాణ ఆశ్రమం వారి ఉచిత వైద్య శిబిరం విజయవంతం

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మండల కేంద్రంలోని రాజుపేట కాలనీ గ్రామంలో వనవాసి కళ్యాణ ఆశ్రమం విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించారు. వనవాసి కళ్యాణ ఆశ్రమం ద్వారా మెడికల్ క్యాంపు నిర్వహించి పేదలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని, గుండె జబ్బులు, క్యాన్సర్, కిడ్నీ వ్యాధులకు, లివర్ టీవీ మొదలగు పెద్ద జబ్బులకు ఉచితంగా ఆపరేషన్ విశాఖపట్నం వారి కార్పొరేట్ హాస్పిటల్ వనవాసి కళ్యాణం ఆశ్రమం హాస్పిటల్లో 10 లక్షల నుండి 20 లక్షల వరకు ఆపరేషన్లకు ఖర్చు మా సంస్థ భరిస్తుందని, పేషెంట్లు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకొగలరాని తెలియపరిచారు, ఆరోగ్యంగా ఉండాలని మండల కోఆర్డినేటర్ ఐ వి వి ప్రసాద్ అన్నారు. ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు ఆరోగ్యశ్రీ కార్డు బ్యాంక్ ఎకౌంటు తప్పనిసరిగా క్యాంపుకు వచ్చేటప్పుడు తీసుకురావాలని, మండల ప్రజానీకానికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పేషెంట్లు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వరద సహాయక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తాం

ప్రజాభూమి, వి.ఆర్.పురం







ఈ సంవత్సరం వరదలను ఎదుర్కొనేందుకు అధికారులతో, సిబ్బందితో, ఎక్కడికక్కడ వరద సహాయక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం చింతూరు ఐటీడీఏ సమావేశపు సమావేశ మందిరం వద్ద, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో సిబ్బందితో వరద సహాయక కార్యక్రమాలపై కలెక్టర్, చింతూరు, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిలు అపూర్వ భారత్, కట్టా సింహాచలం, ఎఎస్పి మీనా, అసిస్టెంట్ కలెక్టర్ కమల చిరంజీవి, నాగ వెంకట సతీష్, డిఎఫ్ఓ భవిత, ఏపీవో జనరల్ పి. జగన్నాథం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సంవత్సరం వరద ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనే మండలాల వారీగా అధికారులను, సిబ్బందిని నియమించడం జరిగిందని అన్నారు. వరద సహాయక కార్యక్రమాల్లో భాగంగా మూడు నెలలకు సంబంధించిన రేషన్ ఎక్కడికక్కడ ముందుగానే తరలించడం జరుగుతుందని ఆయన అన్నారు. వరద బాధితులకు ఎక్కడికక్కడ పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. వరదలు వచ్చిన వెంటనే ముందుగానే వరద బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు లాంచీలు, పడవలు ఎక్కడికక్కడ ఏర్పాటు చేయడం జరుగుతుందని, అదేవిధంగా ఆయిల్ కూడా ముందుగానే సంబంధిత మండలాలకు తరలించడం జరుగుతుందని ఆయన అన్నారు. గత సంవత్సరం వచ్చిన వరదలను దృష్టిలో పెట్టుకొని ఐటీడీఏ, మండల స్థాయి, గ్రామస్థాయి కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, అదేవిధంగా వరదలకు సంబంధించిన సమావేశం ముందుగా మండల స్థాయిలో ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. భద్రాచలంలో వరదలకు సంబంధించిన హెచ్చరికలు వచ్చిన వెంటనే ముంపు బాధితులకు పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆయన అన్నారు.జాకెట్లు ఉపయోగించింది, ఒక్కొక్క మండలంలో ఎన్ని మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసింది, ఎన్ని జనరేటర్లు ఏర్పాటు చేసింది, పారిశుద్ధ్య కార్యక్రమాలు ఏవిధముగా నిర్వహించింది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చింతూరు చింతూరు ఐ టి డి ఎ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భారత్ జిల్లా కలెక్టర్ వారికి వివరించడం జరిగింది. ముంపునకు సంబంధించిన అన్ని గ్రామాలలో బోర్లు, వాటర్ ట్యాంకులు మరమ్మత్తులు ఉన్న వాటిని మరమ్మతులు చేయించాలని ఆయన అన్నారు. వరదల సహాయ కార్యక్రమాలలో ఎన్జీవోలను కూడా ఇన్వాల్వ్మెంట్ చేయాలని ఆయన అన్నారు. ముంపునకు సంబంధించిన గ్రామాల గ్రీవెన్స్ దరఖాస్తులను స్వీకరించి మండల అధికారుల ద్వారా సమస్యలు పరిష్కరించాలని ఆయన అన్నారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రులో వివిధ రకాలైన మందుల అందుబాటులో పెట్టాలని అదేవిధంగా ఎక్కడికక్కడ మలేరియా స్ప్రేయింగ్ చేయించాలని ఆయన అన్నారు. ముంపు మండలాల పరిధిలో వైర్లెస్ సెట్లు ఉపయోగించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజా ప్రతినిధుల ప్రతిపాదనలు, మండల స్థాయి అధికారుల ప్రతిపాదనలు వరద బాధితుల సహాయ కార్యక్రమాలు ఏర్పాటుకు పరిగణలోనికి తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. నాలుగు మండలాలకు సంబంధించిన ప్రజా ప్రతినిధుల ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్ తెలుసుకోవడం జరిగింది. వరదల సమయంలో కరెంటు లైన్మెన్లు అందుబాటులో ఉండాలని, తాసిల్దార్లు, ఎంపీడీవోలు కోఆర్డినేషన్తో వరదల సమయంలో పనిచేయాలని ఆయన అన్నారు. 24%ఇ%7 పనిచేయాలని, ప్రజలందరికీ వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేయాలని ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి. అంబేద్కర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నందు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రమేష్, వెలుగు ఏపిడి దేగలయ్య, డి ఎల్ పి ఓ నరసింగరావు, అడిషనల్ డిఎంహెచ్వో డాక్టర్ పుల్లయ్య, ఏ ఎం ఓ విజయ భాస్కర్, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కొడవలి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్రావు చేతుల మీదుగా పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



పిఠాపురం నియోజవర్గం గొల్లప్రోలు మండలంలో కొడవలి గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ అధినేత పిఠాపురం నియోజవర్గం శాసనసభ్యులు ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పిఠాపురం నియోజవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస రావు చేతులమీదుగా పట్టపగల లోవకుమారికి రూ 25,000/%-% అందించారు.ఈ కార్యక్రమంలో పిఠాపురం జనసేన పార్టీ నాయకుడు బీసీ నక్క బద్రి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ నక్క నారాయణమూర్తి, రెడ్మి సూరిబాబు,నక్క ప్రకాష్,కొయ్య నూకరాజు, మచ్చ శ్రీన, కొడవలి గ్రామం జనసేన నాయకులు జనసేన వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు

ప్రజాభూమి
కాకినాడ

## ఎర్రవరం ప్రాథమిక పాఠశాలని అప్గ్రేడ్ చేసి ఉన్నత పాఠశాలగా ఉత్తర్వులు. సంబరాలు చేసుకున్న ఎర్రవరం గ్రామస్తులు విద్యార్థులు.. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రతిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ




ప్రజాభూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం ఎర్రవరం గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల, ఉన్నత పాఠశాలగా అప్ గ్రేడ్ అయిన సందర్భంగా అదనపు తరగతులను ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా శుక్రవారం ప్రారంభించారు. ఏలేశ్వరం మండలం ఎర్రవరం గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలను ఉన్నత పాఠశాలలు గా అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే సత్య ప్రభ కే దక్కుతుందని పలువురు నేతలు కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ పాఠశాలల అభివృద్ధికి. (అప్గ్రేడ్) సహకరించిన ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రులకు హామీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్స్ పంపిణీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో నాడు బినేడు పేరిట కోట్ల రూపాయల అవినీతి జరిగిందని అన్నారు. పాఠశాలకి రంగులు, పుస్తకాలపై బొమ్మలు వేసుకొని గత ప్రభుత్వం ప్రచారం చేసుకుందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సన్న బియ్యం పెడుతుంది అన్నారు .సమయానికి విద్యార్థులకు పుస్తకాలు, కిట్స్ పంపిణీ చేయడం, ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వడం జరుగుతుందన్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రియాశీలక సభ్యులకు ఇన్సూరెన్సు చెక్కు లను అందచేసిన జగంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి జగ్గంపేట

జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులకు ఇన్సూరెన్స్ చెక్కులు పంపిణీ చేసిన జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రవేశపెట్టిన క్రియాశీలక సభ్యులకు ఇన్సూరెన్స్ చెక్కులు జగ్గంపేట లో అందచేశారు. ఇటీవల జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం యల్లమిల్లి గ్రామానికి చెందిన జన సైనికుడు మృతి చెందడంతో వారి కుటుంబానికి 5 లక్షల చెక్కును,కిర్లంపూడి మండలం పాలెం గ్రామానికి చెందిన జన సైనికుడు పోలిశెట్టి నాగు ఇటీవల ప్రమాదానికి గురైన కారణంగా 50 వేల రూపాయల చెక్కును, జగ్గంపేట మండలం రాజపుడి గ్రామంలో జన సైనికుడు అప్పారావుకు 40వేల రుయుల చెక్కు ఇటీవల నుండి.. చెక్కుల ఆయా జనసైనికులకు, వారి కుటుంబ సభ్యులకు తుమ్మలపల్లి రమేష్ అందించడం జరిగింది.ఈ కార్యక్రమం లో బాలు సూరంపాలెం, సత్తి సోమరాజు, ఉప్పలపాడు వెంకన్నబాబు, రాజనాల శ్రీను, సీదిరి శివదుర్గ, శివాజీ పాల్గొన్నారు

## జగ్గంపేట జామియామసీదు కమిటీ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ వల్లికి ఘనసత్కారం



ప్రజా భూమి జగ్గంపేట

స్థానిక కాకినాడ రోడ్ లోని జగ్గంపేట జామియా మసీదు కమిటీ ఆధ్వర్యంలో జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ వల్లికి ఘన సత్కారం చేశారు. జిల్లా వర్క్ బోర్డ్ కమిటీ మాజీ చైర్మన్ గఫూర్ ఆధ్వర్యంలో పూలమాలలో సాల్వాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గఫూర్ మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పడిన జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా మా ముస్లిం సోదరులు జగ్గంపేట మండలం గుర్రంపాలెం గ్రామానికి చెందిన షేక్ వల్లిని మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమించడం తో ఈరోజు మా మసీదు కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం మత పెద్దలు, కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించుకున్నామని మా ముస్లింలను గుర్తించి అవకాశం కల్పించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట జామియా మసీదు కమిటీ ప్రెసిడెంట్ ఆరిఫ్, చిన్న కాజా, పెద్ద కాజా, ఎండి భాష, షేక్ సలీం, సయ్యద్ బాజీ, ఎస్.కె రెహమాన్, మసీదు కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు.

## సెయింట్ పాల్స్ లూథరన్ చర్చ్-పేరిష్ నూతన మందిర ప్రతిష్ట ప్రారంభోత్సవంలో పాల్గొన్న జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



ప్రజా భూమి జగ్గంపేట

స్థానిక మెయిన్ రోడ్డు దేవి సెంటర్లో గల సెయింట్ పాల్స్ లూథరన్ చర్చ్-పేరిష్ నూతన మందిర ప్రతిష్ట ప్రారంభోత్సవంలో పాల్గొన్న జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముందుగా నవీన్ కు లూథరన్ చర్చి సంఘ సభ్యులు, చిన్నారులు, దైవజనులు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం నవీన్ కుమార్ చేతుల మీదుగా బాల్కనీ ప్రారంభించి దైవజనులందరూ ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ క్రైస్తవ సోదరులందరూ చక్కగా కూర్చుని ప్రార్థించుకునే విధంగా ఎంతో ఆహ్లాదకరంగా లూథరన్ చర్చి రెండవ అంతస్తు నిర్మాణం అతి మనోహరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, జీను మణి బాబు, కొత్త కొండబాబు, బుర్రి సత్తిబాబు, వేములకొండ జోగారావు, బస్వా చినబాబు, పిలా మహేష్, రాయి సాయి, తుమ్మల కిషోర్, సాంబత్తుల చంద్రశేఖర్, బద్ది సురేష్, నలమాటి ఆనంద్ దైవజనులు ఎస్ ఆర్ కె స్టీఫెన్ అధిక సంఖ్యలో క్రైస్తవులుపాల్గొన్నారు.

## జగ్గంపేట వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులుగా గరిమెళ్ళ శ్రీనివాస్



ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులుగా గరిమెళ్ళ శ్రీనివాస్ బదిలీపై వచ్చి బాధ్యత స్వీకరించారు. అనంతరం స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో అల్లూరి సీతారామరాజు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేసేవాడినని బదిలీపై జగ్గంపేట వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులుగా రావడం జరిగిందని తెలియజేశారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సహకారంతో రైతులకు సకాలంలో వ్యవసాయ శాఖ నుంచి వచ్చే అన్ని ప్రయోజనాలు కల్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) గండేపల్లి, జగ్గంపేట మండల వ్యవసాయ శాఖ అధికారులు రెడ్ల శ్రీరామ్, నరసింహం తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వ హయాంలో నాడు నేడు పేరిట కోట్లాది రూపాయల అవినీతి జరిగింది

### ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




ఏలేశ్వరం మండలం ఎర్రవరం గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల, ఉన్నత పాఠశాలగా అప్ గ్రేడ్ అయిన సందర్భంగా అదనపు తరగతులను ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా ప్రారంభించారు. ఏలేశ్వరం మండలంలో తూర్పు లక్ష్మీ పురం, సి రాయవరం, పేరవరం, ఎర్రవరం గ్రామాలలో ప్రాథమిక ఉన్నత పాఠశాలను ఉన్నత పాఠశాలలు గా అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే సత్య ప్రభ గార్కి దక్కుతుందని పలువురు నేతలు అభిప్రాయ పడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ పాఠశాలల అభివృద్ధికి. (అప్గ్రేడ్) సహకరించిన చంద్రబాబు నాయుడు కి, నారా లోకేష్ కి, పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాడు బినేడు పేరిట కోట్ల రూపాయల అవినీతి జరిగిందని అన్నారు. పాఠశాలకి రంగులు, పుస్తకాలపై బొమ్మలు వేసుకొని గత ప్రభుత్వం ప్రచారం చేసుకుందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సన్న బియ్యం పెడుతుంది అన్నారు ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వడం జరుగుతుంది అన్నారు, డి ఎస్ సి ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలు రాబోతున్నాయి అన్నారు.. కార్యక్రమంలో ఎన్ డి ఏ కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## కాకినాడ జిల్లా వైసీపీ విస్తృత సాయి సమావేశం పాల్గొన్న వైసీపీ అగ్ర నాయకులు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఎన్నికలలో అత్యాశలు కల్పించి నెరవేర్చలేదని కాకినాడ పట్టణంలో జరిగిన జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో వైసీపీ నేతలు తీవ్రంగా విమర్శించారు. వచ్చే స్థానిక ఎన్నికలలో వైసిపి పార్టీ పూర్వవ వైభవాన్ని పుంజుకుంటుందని ఉత్తరాంధ్ర జిల్లాల రీజియన్ కోఆర్డినేటర్ కొరసాల కన్నబాబు అన్నారు. తిరిగి రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిందని దంకాపదంగా ఉభయ గోదావరి జిల్లాల ప్రాంతీయ సమన్వయకర్త శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. కాకినాడ జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షుడు దాడిశెట్టి రాజా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేస్తుందని విమర్శించారు. ప్రతినెల వైసిపి ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక సౌలభ్యం కల్పిస్తూ ఎన్నో విధాలుగా ఆదుకుందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతికి ఎన్నికల్లో ఇచ్చిన మాట నెరవేర్చలేక పోతుందని ఆక్షేపించారు. కాకినాడ పట్టణం సూర్య కళామందిర్ నందు కాకినాడ జిల్లా వైయస్సార్సీపి పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న ఉభయగోదావరి జిల్లాల ప్రాంతీయ సమన్వయకర్త శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ కాకినాడ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాడిశెట్టి రాజామాజీ మంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు ప్రత్తిపాడు నియోజకవర్గ వై. యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు, నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ముదునూరి మురళీ కృష్ణం రాజు కాకినాడ జిల్లా పార్లమెంట్ పరిశీలకులు సూర్యనారాయణ రాజు మాజీ ఎంపీ వంగ గీత విశ్వనాథ్ ,మాజీ మంత్రి తోట నరసింహ ,పెద్దాపురం ఇన్చార్జ్ దవులూరి దొరబాబు, ఎమ్మెల్సీ అనంత బాబు ఈ కార్యక్రమంలో జిల్లా వైస్సార్సీపీ పార్టీ ముఖ్య నాయకులు,అనుబంధ విభాగాల అధ్యక్షులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## డీసెల్ టెస్ట్ ను పై దృష్టిపెట్టిన మున్సిపల్ కమిషనర్ కనకారావు

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురం పురపాలక సంఘం మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో మురికి కోపంగాఉన్న శానిటేషన్ కి మోక్షం కలిగింది .అసలే వర్షాకాలం అందులోనూ ఊరు మధ్యలో పంట కాలువ గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.పిఠాపురం పురపాలక సంఘంలో సుమారు 10 వార్డుల మధ్యలో చెరుకుల కాలువ పేరుకే పంట కాలువ కానీ మురుగుతో నిండిన మురుగు కాలువ వుంది. వర్షాకాలం అయితే కాలువ నీరు ఎక్కువగా రావటం ఆ నీరు వార్డుల్లోకి వెళ్లిపోయి వార్డుల్లో వీధులు నిండిపోయి. పాములు, కప్పలు మరియు పురుగులతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అందుకే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కాలువలో చెత్త తొలగించి పూడికలు తీస్తున్నారు. ప్రజలు ఇబ్బందులు పడకూడదు అనే ఉద్దేశంతో మిరపకాయల వీధి, స్టువర్ట్ పేట మరియు ఇందిరా నగర్ ఆనుకొని ఉన్న చెరుకుల కాలువలో ఇరువైపులా ఉన్న మొక్కలు ముడికలు తొలగించటం జరుగుతుంది.ఈ పనులు పర్యవేక్షిస్తున్న మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అల్లవరపు నగేష్, కౌన్సిలర్ రాయుడు శ్రీను బాబు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ మరియు సెక్రటరీ శ్రీనివాస్

## పైడిపాల సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట మండలం మల్లిశాల గ్రామానికి చెందిన జగ్గంపేట మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు సీనియర్ టిడిపి నాయకులు పైడిపాల సత్యనారాయణ భార్య శేషయ్యమ్మ అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆమెను జిల్లా టిడిపి అధ్యక్షులు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ పరామర్శించి ఆరోగ్య విషయాలు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జీను మణిబాబు, కొత్త కొండబాబు, పైడిపాల సూరిబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, వేములకొండ జోగారావు, బస్వా చిన్నబాబు, తొట్టిపూడి నాగేశ్వరరావు, కానవరెడ్డి రామకృష్ణ, పల్లికొండ భద్ర.%శీ%, పీల మహేష్, బద్ది సురేష్, కోడూరి రమేష్, నల్లమాటి ఆనంద్, చెలికాని హరిగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లిశాల ఫిషర్ మెన్ సొసైటీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన ఇంజరపు రాజు

### ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేసిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట మండలం మల్లి సాల ఫిషర్ మాన్ సొసైటీ చైర్మన్ ఎన్నికల్లో గ్రామానికి చెందిన ఇంజరపు రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సెక్రటరీగాలింకల భీమరాజును బోర్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ను సొసైటీ చైర్మన్ రాజు, సెక్రటరీ భీమరాజు సంఘ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారందరినీ శాలువాలు పూలమాలతో సత్కరించి అభినందనలు తెలియజేసిన నవీన్. ఈ సందర్భంగా చైర్మన్ ఇంజరపు రాజు మాట్లాడుతూ నన్ను చైర్మన్ గా ఎన్నుకున్నా సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ సహకారంతో మల్లి శాల ఫిషర్ మాన్ సొసైటీ మరింత అభివృద్ధి పదంలో నడిపిస్తానని సంఘ సభ్యులకు కావలసిన వలలు, చేపలు నిలవ చేసుకునే ఐస్ బాక్సులు, వ్యాపారం చేసుకునేందుకు అన్ని రకాల పనిముట్లు ప్రభుత్వం ద్వారా సమకూర్చేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, జీను మణిబాబు, పైడిపాల సూరిబాబు, బుర్రి సత్తిబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, తొట్టిపూడి నాగేశ్వరరావు, పల్లికొండ భద్రం, ఇంజరపు దుర్గ బాబు, బస్వా చినబాబు, వేముల కొండ జోగారావు, గాలింకల నకులుడు, కొండేపూడి వెంకటరమణ శ్రీనివాసరావు, బండారు చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎఫ్టీయూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### -ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణాకుల వీరాంజనేయులు పిలుపు.

ప్రజాభూమి, జగ్గంపేట



జూలై 22 వ తేదీన పిఠాపురంలో జరిగే అఖిలభారత కార్మిక సంఘాల సమాఖ్య ఏ ఐ ఎఫ్ టి యు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ జగ్గంపేట మండలం రంగవల్లి నగర్ లో శుక్రవారం కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ.. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం కార్మికుల విషయంలో అవలంబిస్తున్న తీరును ఆయన తీవ్రంగా ఖండించారు. దేశంలో దిశా దశ మార్చేది కార్మికులు అని అలాంటి కార్మికుల విషయంలో నాలుగు లేబర్ కోడ్ తీసుకువచ్చి కార్మిక చట్టాలను తుంగలో తొక్కిందని ఆయన విమర్శించారు.అదేవిధంగా జిల్లాలో అనేక రొయ్యల ఫ్యాక్టరీలు ఉన్నాయని వాటిలో కార్మిక చట్టాలను అమలు చేయకుండా కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నారని ఆయన విమర్శించారు.అలాగె కార్మికులు యూనియన్లు పెట్టుకోకుండా వ్యతిరేకించడాన్ని ఆయన విమర్శించారు.,ఫ్యాక్టరీల్లో ఏమైనా యాక్సిడెంట్లు జరిగితే దానిని పరిశీలించి నష్టపరిహారం చెల్లించే విధంగా అధికారులు చొరవ చూపకుండా మాముల్ల మత్తులో మునిగిపోయారి ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం లక్షల కోట్లు విలువ చేసే ఖనిజ సంపదను దోపిడీ చేయడానికే ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక గిరిజనులను హత్య చేస్తున్నారని, తక్షణమే ఆపరేషన్ కగార్ను వెంటనే ఆపివేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్మిక చట్టాల కోసం కార్మిక హక్కుల కోసం పిఠాపురం సూర్య రాజా విద్యానంద గ్రంథాలయ ప్రాంగణంలో జరిగే ఏ ఐ ఎఫ్ టి యు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా శాఖ రాష్ట్ర శాఖ పిలుపునిస్తుందని తెలిపారు. మహాసభలో ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎఫ్ టి యు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు,రాష్ట్ర రైతు-కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రమేష్, పి ఓ డబ్ల్యు (స్త్రీ విముక్తి) జిల్లా కన్వీనర్ డొక్కులూరి సంగీత, మంగమ్మ పిడిఎస్యు విజృంభన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కడితి సతీష్, రైతు కూలి సంఘం నాయకులు డి సురేష్ డాన్ శ్రీను రవణ శ్రావణి శ్రీను, కరుణ పాల్గొన్నారు.

## 28న పంచాయితీ కార్యదర్శులు సామూహిక సెలవు ఎంపీడీవో కు వినతి



ప్రజా భూమి,లేపాక్షి

మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు ఈనెల 28న సామూహిక సెలవులపై వెళుతున్నట్లు ఎంపీడీవో నరసింహమూర్తికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్య దర్శులు నాగరాజు, రమేష్ బాబు మాట్లాడుతూ ,రాష్ట్ర పంచాయతీ కార్య దర్శుల సంఘం పిలుపుమేరకు సామూహిక సెలవులను పెడుతున్నామన్నారు. కార్యదర్శుల సమస్యలను జిల్లా కలెక్టర్కు విన్నవించేందుకు 28న జిల్లా కేంద్రానికి వెళుతున్నట్లు పేర్కొన్నారు. అందుకోసం సామూహిక సెలవులను మంజూరు చేయాలని ఎంపీడీవో నరసింహమూర్తిని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శులు వెంకట్ బాబ్జి, మల్లికార్జున, దుర్గయ్య, కవిత, విజయ్ కుమార్,మారుతి పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ



ప్రజాభూమి, ముదిగుబ్బ

మండలంలోని గుడ్డంపల్లితండా ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ఉచితంగా విద్య సామాగ్రి అందజేశారు. గ్రామానికి చెందిన ఆంజనేయులు నాయక్ ఇదే పాఠశాలలో చదివి ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడ్డాడు. చదివిన పాఠశాల పై మక్కువతో పాఠశాలలో ఉన్న 40 మంది విద్యార్థులకు రూ.10 వేలు విలువచేసే రాత పుస్తకాలు, పలకలు, పెన్సిళ్లు, పెన్నులు, అట్టలు అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఫక్రుద్దీన్, పాఠశాల చైర్మన్ శోభారాణి దాతను అభినందించారు. కార్యక్రమంలో గోపాల్ నాయక్, శివ, అశోక్, రాజేష్, సాంబ ఉన్నారు.

## వైకాపా నేత నేత సురేష్ రెడ్డి జన్మదిన వేడుకలు.



ప్రజా భూమి,లేపాక్షి

లేపాక్షి మండల పరిధిలోని మద్దిపి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత సురేష్ రెడ్డి జన్మదిన వేడుకలు పట్టణంలోని వైకాపా కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హిందూపురం నియోజకవర్గం దీపిక ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సురేష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి మండల ఉపాధ్యక్షులు ఆంజన రెడ్డి, లేపాక్షి మండల వైకాపా కన్వీనర్ సయ్యద్ నిసార్ అహమ్మద్, చోళ సముద్రం వైస్ సర్పంచ్ చంద్రమోహన్, కంచి సముద్రం వైస్ సర్పంచ్ వెంకటేష్, సోషియల్ మీడియా కోఆర్డినేటర్ శ్యాం ప్రసాద్ రెడ్డి, నాయకులు మల్లన్న, లేపాక్షి నారాయణస్వామి, భాస్కర్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చేతన్




ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో గల ఎన్నికలకు సంబంధించినటువంటి ఈవీఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ చేతన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ కార్యక్రమం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చేతన్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. ఈవీఎం గోడౌన్లకు భద్రత విషయంలో నిర్లక్ష్యం ఉండరాదని సూచించారు. సంబంధిత అధికారులు అప్పుడప్పుడు ఆకస్మికంగా పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, తాసిల్దార్ సురేష్ బాబు,రెవెన్యూ సిబ్బంది,వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆలయానికి విరాళం అందజేసిన లాయర్ రామకృష్ణారెడ్డి దంపతులు



ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

పట్టణంలోని పుట్టపర్తి రోడ్, సాయి నగర్ లో గల శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో నూతనంగా నిర్మించిన శివాలయానికి పట్టణంలోని లాయర్ రామకృష్ణారెడ్డి, అనురాధ దంపతులు తమ వంతుగా ఆలయానికి 50వేల రూపాయల విరాళమును ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా షిరిడి సాయిబాబా సేవా సమితి అధ్యక్షులు వీరనారాయణ, ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి, కార్యదర్శి రామలింగయ్య, ఉప కార్యదర్శి నాయుడు, కోశాధికారి సూర్యనారాయణ, డైరెక్టర్ సూర్య ప్రకాష్ లు దాతలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారి పేరిటన ప్రత్యేకంగా పూజలను నిర్వహించారు. అనంతరం దంపతులను ఘనంగా సన్మానిస్తూ జ్ఞాపికను అందజేశారు.

## ఏపీ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్క్స్ సమస్యలు పరిష్కరించాలి జిల్లా అధ్యక్షులు అద్ర మహేష్ బాబు




ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

ఏపీ మునిసిపల్ ఇంజనీరింగ్ వర్క్స్ సమస్యలను పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్క్స్ యూనియన్ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు అద్ర మహేష్ బాబు, ధర్మవరం మున్సిపల్ ఇంజనీరింగ్ వర్క్స్ యూనియన్ అధ్యక్షులు దాసరి సురేష్ ఉప అధ్యక్షులు సాయి గణేషులు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు టెక్నికల్ కు 29,500 రూపాయలు, నాన్ టెక్నికల్ ఉద్యోగులకు 24500 రూపాయల ప్రకారం వేతనాలు చెల్లించాలని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పనికి తగ్గ వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏ క్షణమైనా సమ్మె చేయి పెట్టేందుకు తమ సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చౌడప్ప, కార్యవర్గ సభ్యులు రామ్మోహన్, పరమేశ్వరప్ప, పెద్దన్న ,శ్రీరాములు, నాగరాజు, అంజి, తాతయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసేలా మంచి వాతావరణం కల్పించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



ప్రజా భూమి బ్యూరో, అనంతపురం

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలను అన్ని రకాలుగా ఆయా శాఖల అధికారులు ప్రోత్సహించి పరిశ్రమలు ఏర్పాటు చేసేలా మంచి వాతావరణం కలగజేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో 59వ జిల్లా పరిశ్రమలు, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిస్ట్రిక్ ఇండస్ట్రీస్, ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆయా సంస్థలు శాఖల అధికారులు కలిసికట్టుగా పనిచేయాలని, జిల్లాను అగ్రస్థానంలో పెట్టేలా చూడాలన్నారు. రాష్ట్రంలో మిగతా జిల్లాలకన్నా భూమి గుర్తింపు, అప్పగింత చేస్తున్నామని, పరిశ్రమల వారికి భూమి అప్పగింతలో ఏదైనా సమస్యలు రాకుండా చూసుకోవాలన్నారు. జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టము చేసేలా పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి వారికి సకాలంలో సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని రకాల అనుమతులను అందజేసి పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో 2020- 23 మరియు 2023- 27 పాలసీలో 17 యూనిట్లకు గాను 114 లక్షల 17 వేల 956 రూపాయల సబ్సిడీ మంజూరుకు ఆమోదం తెలిపారు. సింగిల్ విండో పోర్టల్ లో పారిశ్రామికవేత్తలు దరఖాస్తు చేసుకున్న అనుమతులను నిర్ణీత సమయంలో ఆమోదించాలని అధికారులను ఆదేశించారు. పీఎంఈజీపీ పథకం, స్టాండప్ ఇండియా పథకం ద్వారా లబ్ధి పొంది విజయవంతంగా నడుస్తున్న వారి విజయగాథలు క్రోడీకరించి, అందరినీ ప్రభావితం చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పరిశ్రమల శాఖ అధికారిని ఆదేశించారు. జల శక్తి మిషన్ ద్వారా పరిశ్రమలలో నీటిని పరిరక్షించేందుకు చెక్ డ్యాములు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేయడానికి అనువైన స్థలాలను గుర్తించాలని ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ని ఆదేశించారు. అనంతరం ఎల్డిఎం ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా వార్షిక ప్రణాళికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాస యాదవ్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, సిటీఓ ప్రతినిధి మురళీ మోహన్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డిటిసి వీర్రాజు, ఏపీపీసీబి ఈఈ మునిప్రసాద్, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ, సోషల్ వెల్ఫేర్ ఏఎస్డబ్ల్యుఓ దామోదర్, ఎల్డిఎం నరేష్ రెడ్డి, మైన్స్ ఏజి ఆదినారాయణ, ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ దేవకాంతమ్మ, జిల్లా పరిశ్రమల శాఖ ఎడి రాజశేఖర్ రెడ్డి, ఏపీఎస్ఎఫ్సి బిఎం హమీద్ అన్సారీ, డిఎల్పిఓ విజయ్ కుమార్, డిఐఎ ప్రతినిధి రాజశేఖర్, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాసరెడ్డి, స్సిక్కి ప్రతినిధి రాజ్ కుమార్, డిఎస్డిఓ ప్రతాప్ రెడ్డి, ఫ్యాప్సీ ప్రతినిధి రంగారెడ్డి, ఫ్యాఫ్సియ ప్రతినిధి నాగరాజు, డిక్కీ ప్రతినిధి నరసింహులు, ఆయా శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ శాఖకు అత్యాధునిక టెక్నాలజీ కలిగిన 22 నూతన టూవీలర్లు అందజేసిన: జిల్లా ఎస్పీ





ప్రజా భూమి, అనంతపురం

జిల్లా పోలీసుశాఖకు అత్యాధునిక టెక్నాలజీ కల్గిన 22 నూతన టూవీలర్లు అందజేసి వీటిని ఈరోజు ప్రారంభించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఇందులో 20 టివిఎస్ అపాచీలు 02 రాయల్ ఎన్ఫీల్డ్ టూవీలర్లు ఉన్నాయి. వీటితో ప్రజలకు మెరుగైన సేవలు జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో పూజలు అనంతరం ప్రారంభించి నూతన టూవీలర్ ను నడిపిన జిల్లా ఎస్పీ వీటిని డ్రైవ్ చేసే సిబ్బందికి హెల్మెట్ తో పాటు ప్రతీ టూవీలర్ కు జి.పి.ఎస్ సిస్టం, సైరన్, నైట్ విజన్ లైట్స్, ప్రజల్ని అప్రమత్తం చేస్తూ ట్రాఫిక్ క్లియరెన్స్ కు ఉపయోగపడే మైకు లను అమర్చి ఉన్నారు. శాంతిభద్రతల సమస్యలు, అవాంఛనీయ ఘటనలు తలెత్తినప్పుడు ట్రాఫిక్ స్థంభించిన సమయాలలో క్లియర్ చేయడానికి ఈ టూవీలర్ల ద్వారా వేగంగా చేరుకుని పరిస్థితులను అదుపు చేయడానికి ఇవి బాగా దోహదపడుతాయి అన్నారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మున్సిపల్ పట్టణాలలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు ఉపయోగపడే 22 నూతన అత్యాధునిక టూవీలర్లను జిల్లా పోలీసుశాఖకు అందజేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిజిపి హరీష్ కుమార్ గుప్తా లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన జిల్లా ఎస్పీ జగదీష్. సిబ్బంది సంక్షేమంలో భాగంగా జిల్లా స్పెషల్ పార్టీ పోలీసులకు యూనిఫాం (జంగిల్ డ్రెస్), పి.టి డ్రెస్ లను జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఈసందర్భంగా అందజేశారు. ఆర్ ఐ బాబు, ఆర్ ఎస్ ఐ రమేష్ నాయక్ లతో పాటు సుమారు 50 మందిసిబ్బంది అందుకున్నారు. స్థానిక పోలీసు పెట్రోలు బంకు సిబ్బందికి యూనిఫాం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, అనంతపురం అర్బన్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, సి.ఐ లు క్రాంతికుమార్, వెంకటేష్ నాయక్ , ఆర్ ఐ లు పవన్ కుమార్ , మధు, బాబు, రాముడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, ఆర్ ఎస్ ఐ లు జాఫర్, రమేష్ నాయక్, ట్రాఫిక్ ఏ.ఆర్ , స్పెషల్ పార్టీ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మవరం మార్కెట్ యార్డులో పారా స్పోర్ట్స్ ప్రచార యాత్ర ఘనంగా నిర్వహణ

### కూటమి ప్రభుత్వం ప్రతి యోధుడికి తోడు - శారీరక పరిస్థితి కాదు, మనసే గొప్ప శక్తి. హరీష్ బాబు



ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ధర్మవరం మార్కెట్ యార్డులో నిర్వహించిన పారా స్పోర్ట్స్ ప్రచార యాత్ర ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పారా అథ్లెట్లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పారా క్రీడలు కూడా సాధారణ క్రీడలకే సమానమైనవి. వీటిని పట్టించుకోవడం, ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆశీస్సులు, మార్గదర్శకత వల్లే ఇలాంటి కార్యక్రమాలు పట్టణాలను దాటి గ్రామస్థాయికి విస్తరిస్తున్నాయి అని తెలిపారు. ప్రభుత్వం పారా క్రీడాకారులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తోంది.వీరి కృషి,పట్టుదల మరెవరికీ తగ్గదని గర్వంగా ఉందన్నారు. ప్రచార యాత్రలో భాగంగా పారా అథ్లెట్లు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ ప్రజలలో స్ఫూర్తిని నూరిపోసారు అని తెలిపారు. కార్యక్రమానికి స్థానిక ప్రజలు, విద్యార్థులు, క్రీడాభిమానులు పెద్దఎత్తున హాజరై పారా క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం, మంత్రి సహకారంతో మరిన్ని అవకాశాలు అందుబాటులోకి రావడం పారా అథ్లెట్లకు భవిష్యత్తులో మరింత మెరుగైన విజయాలు సాధించేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చంద్ర,బిజెపి నాయకులు పోతుకుంట రాజు, జనసేన నాయకులు అరిగెల భాస్కర్,బీజేపీ నాయకులు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మవరంలో జవాన్ మురళి నాయక్ జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం ఏర్పాటు

### శ్రీ చౌడేశ్వరి సేవా సమితి నిర్వాహకులు బీరే శ్రీరాములు



ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణం పి ఆర్ టి సర్కిల్ నందు చౌడేశ్వరి సేవా సమితి బీరే శ్రీరాములు వారి ఆధ్వర్యంలో యుద్ధంలో వీరమరణం పొంది న మురళి నాయక్ జ్ఞాపకార్థం గా పి ఆర్ టి సర్కిల్ వై యస్ విగ్రహం వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో పట్టణంలో 34 మంది యువకులు రక్తదానం చేయడం జరిగింది. వారితో పాటు పాత్రికేయుడు స్వతంత్ర ఛానల్ రిపోర్టర్ గోవర్ధన్ రెడ్డి కూడా రక్తదానం చేయడం జరిగింది. అనంతరం బీరే శ్రీరాములు మాట్లాడుతూ,శ్రీ చౌడేశ్వరి సేవా సమితి ఆధ్వర్యంలో మెగా బ్లడ్ క్యాంపు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ బ్లడ్ క్యాంప్ నందు అనేకమంది యువకులు ముందుకు వచ్చి రక్తదానం చేయడం జరిగిందని ఈరోజు రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా రక్తదానం చేసిన బ్లడ్ తల సేమియా చిన్నారులకు, క్యాన్సర్ పేషెంట్లకు, గర్భిణీ స్త్రీలకు, పంపుతున్నామని తెలిపారు. అదే విధంగా చౌడేశ్వరి సేవా సమితి ఆధ్వర్యంలో బ్లడ్ క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా తొగట వీర క్షత్రియ అధ్యక్షుడు దాసరి శ్రీరాములు, శంకర్. యుగంధర్, బంధనాథం అంజి,దాసరి శివ, మిద్దె మల్లికార్జున, పడిగేరి నాగరాజు, మేకల శివయ్య, ఉమ్మడిశెట్టి ప్రసాద్, కత్తి పెద్దన్న,శ్రీ చౌడేశ్వరి సేవా సమితి మిత్రబృందం తో పాటు దుర్గమ్మ సేవ సమితి అనిల్ కుమార్ పాల్గొనడం జరిగింది.

## అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

- ఐక్య విద్యార్థి సంఘం నాయకులు
- గదులను సీజ్ చేసిన ఎంఈఓ




ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో అనుమతులు లేకుండా శ్రీ చైతన్య పాఠశాలలో ఎల్.కే.జి, యూకేజీ తరగతిలో నిర్వహిస్తున్నారని, వెంటనే ఆ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘం నాయకులు శుక్రవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి, పిడిఎస్ యూ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బాబావలి, వైయస్ఆర్ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు కదిరిష్ మాట్లాడుతూ, హిందూపురం పట్టణంలో ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా నడుపుతున్న శ్రీ చైతన్య పాఠశాల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా శ్రీ చైతన్య పాఠశాలలో ప్రభుత్వ అనుమతులు లేకుండా యూకేజీ, ఎల్ కేజీ తరగతులు నిర్వహిస్తూ ఒక్కొక్క విద్యార్థి దగ్గర రూ.22 వేల నుండి రూ.25 వేల వరకు ఫీజులు వసూలు చేస్తూ తల్లి తండ్రులను మోసం చేస్తున్నారన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా వేల రూపాయల ఫీజులు వసూలు చేయడం సరికాదని విద్యార్థి సంఘల నాయకులు మండిపడ్డారు. దాంతోపాటు రాత పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, టై, షూ, బ్యాగులు శ్రీ చైతన్య పాఠశాల పేరుతో ముద్రించి ఇక్కడే కొనుగోలు చేయాలని నిబంధన పెట్టి మరీ దాదాపుగా రూ.6000 వేల నుండి రూ.8500 రూపాయలు ఫీజులను వసూలు చేస్తున్నారని విమర్శించారు. ఈ రకంగా విద్యా హక్కు చట్టం ప్రకారం పాఠశాలలో నోటీసు బోర్డును పెట్టి అందులో ఫీజుల వివరాలు, ఉపాధ్యాయుల క్వాలిఫికేషన్ నమోదు చేయాలని, అయితే ఈ పాఠశాలలో నోటీస్ నోటీస్ బోర్డ్ లేకుండానే నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ రకంగా విద్యా హక్కు చట్టానికి వ్యతిరేకంగా నడుపుతున్న శ్రీ చైతన్య పాఠశాల పై చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ గంగప్ప కు సమాచారాన్ని విద్యార్థి సంఘల నాయకులు తెలియజేయగా ఇందుకు వెంటనే స్పందించిన ఆయన పాఠశాల వద్దకు చేరుకొని అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న యూకేజీ, ఎల్ కేజీ గదులను సీట్ చేశారు. ఈ పాఠశాలకు అనుమతులు లేవని, తరగతులు నిర్వహించకూడదని చెప్పారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి ఈ రకంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు చంద్రశేఖర్, భరత్, సాయిరాం, అనుదీప్, ఫణి, నాజీర్, శివ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల సామూహిక సెలవు

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పంచాయతీ కార్యదర్శులు తమ సమస్యలను కలెక్టర్ విన్నవించేందుకు శనివారం కడపకు వెళ్లాలని సామూహిక సెలవు పెట్టేందుకు నిర్ణయించారు. ఈ మేరకు శుక్రవారం ఎంపీడీవో కార్యాల యంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉపేంద్ర రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఐ విఆర్ఎస్ కాల్స్, సమయపాలన లేని అని ఒత్తిడి , స్వచ్ఛసంకల్పానికి నిధులు కేటాయింపు చేయకున్నా పారిశుద్ధ్య సిబ్బందితో పని చేయించాలంటు ఒత్తిడి చేయడం తత్తర సమస్యలను ఉన్నతాధికారి దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు. కార్యదర్శులు ప్రసాద్ రెడ్డి, రవీంద్రారెడ్డి, చెన్నకేశవరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, నారాయణ బాబు , భాష, వెంకటలక్ష్మి, రాజేశ్వరి, ప్రసన్న పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధిలో ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి

## -ఎస్టీయు రాష్ట్రఅదనపుప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



ప్రాథమికోన్నత పాఠశాలగా ఉన్న తెల్లపాడు పాఠశాల ఉన్నత పాఠశాలగా అప్ గ్రేడ్ చెంద డంలో ఉపాధ్యాయులు శేఖర్ బాబు,రమాదేవి, వెంకట సుబ్బ య్యల కృషి కొనియాడ దగినదని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి మరియు గ్రామపెద్దలు పేర్కొన్నారు.తెల్లపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన శేఖర్ బాబు,రమాదేవి, వెంకటసుబ్బయ్యలకు ప్రధానోపాధ్యాయుడు ప్రసాదరెడ్డి అధ్యక్షతన వీడ్కోలు సన్మానకార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రమణారెడ్డి,గ్రామపెద్దలు మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీ సర్వసాధారణమైనప్పటికీ పనిచేసిన పాఠశాల అభివృద్ధికి అంకితమైన వారిని విద్యార్థులు,గ్రామస్థులు ఎప్పటికీ మరిచిపోరన్నారు. గ్రామస్థులతో,తల్లిదండ్రులతో మంచి అవినాభావ సంబంధాన్ని కలిగిఉండి,పాఠశాల అభివృద్ధికి కారకులైన వీరికి గ్రామం తరపున ధన్యవాదములు తెలియజేస్తున్నా మన్నారు. అదే విధంగా ఉన్నత పాఠశాలగా మారిన తరువాత తరగతి గదుల కొరత తక్కువగా ఉన్నందున ప్రత్యామ్నాయ వసతులు కల్పించేలా సహకరిస్తామన్నారు.ప్రభుత్వం అన్నిరకాల వసతులు కల్పిస్తున్నందున పిల్లలందరినీ ఊరి బడిలోనే చేర్చాలన్నారు.తదనంతరం పాఠశాల తరపున ఉపాధ్యాయులు, గ్రామస్థులు, ఉపాధ్యాయులు బదిలీ అయిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి ఛైర్మన్ భాస్కర్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి,ఎస్టీయు నాయకులు సత్య నారాయణ, వెంకటరెడ్డి,ప్రసాద్, శ్రీనివాసులు,శివారెడ్డి, గురయ్య,రోశిరెడ్డితదితర గ్రామస్థులు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలను తనిఖీ చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల– గిద్దలూరు రోడ్డులో ఓబుళపురం వద్ద శుక్రవారం సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు తమ సిబ్బందితో వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా వాహనాల అద్దాలకు కుకు బ్లాక్ ఫిల్మ్ వేసిన వాటిపైన ఫోకస్ చేసి వాటిని తొలగించడమైనది అదేవిధంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, అతి వేగంగా వెళ్లారాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాశీనాయన ఎస్ఐ యోగేంద్ర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన సేవలందించాలి

## ఆస్పత్రిని తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

ప్రజాభూమి, పులివెందుల



రోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రవిబాబు అన్నారు. శుక్రవారం పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రి, పట్ట ణం లోని భాకరాపురం లో ఉన్న పి హెచ్ సి లను జిల్లా విద్యా ఆరోగ్యశాఖ అధికారి డా రవిబాబు తనిఖీ కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసి సూపర్డెంట్ డా.శ్రీ నివాస్, చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ సౌజన్య లతో టీబి,హెచ్ఐవి తదితర కేసుల గురించి చర్చించారు అలాగే జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం లో జూన్ 3 తేదీ నుండి నిర్వహిస్తున్న టీబీ ముక్ భారత్ అభియాన్ పై సూపర్డెంట్ తో చర్చించారు. అనంతరం ఆస్పత్రిలోని రికార్డును తనిఖీ చేసి తగు సూచనలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ మెరుగైన సేవలందించాలన్నారు. అనంతరం భాకరాపురంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును పరిశీలించి ఆరోగ్య, ఆశ కార్యకర్తలు, సిబ్బందికి తగు సూచన లను అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నవీన్, శాంతి కుమార్,డిప్యూటీ పారామెడికల్ అధికారి సుబ్బారెడ్డి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి గెలుపు కు ప్రత్యేక దృష్టి

## పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్

ప్రజాభూమి పోరుమామిళ్ల :




తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు, అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని, అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ప్రత్యేక దృష్టి సారించి తెలుగు దేశం పార్టీ అత్యంత మెజార్టీ తో గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్ జమ్మలమడుగు పట్టణ టిడిపి పరిశీలకులు మేదర రవికుమార్, జమ్మలమడుగు అబ్జర్వర్, పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ పిలుపునిచ్చారు. జమ్మలమడుగు పట్టణంలో నిర్వహించిన అబ్జర్వర్లు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లతో నిర్వహించిన టిడిపి విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ భూపేస్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు నియోజకవర్గం పరిశీలకులు, క్లస్టర్ లు, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రుద్ర ప్రతాప్ రెడ్డి ని పరామర్శించిన వైఎస్ మనోహర్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



ఇటీవల కారు ప్రమాదంలో గాయపడిన కౌన్సిలర్ కుమారుడు రుద్ర ప్రతాప్ రెడ్డిని మునిసిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ,పట్టణ అధ్యక్షులు హాల్ గంగాధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు పార్నపల్లె కిషోర్, లు శుక్రవారం పరా మర్శించారు. మున్సిపాలిటీ పరిధిలోని చిన్నరంగా పురం కౌన్సిలర్ సీనియర్ వైసిపి నాయకులు మల్లి కార్జున రెడ్డి , శివలక్ష్మి కుమారుడు రుద్ర ప్రతాప్ రెడ్డి ఇటీవల కారు ప్రమాదం లో గాయపడి చికిత్స పొందుతూ ఇంటికి వచ్చిన మల్లికార్జున రెడ్డి కుమారుడిని వారు పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

# బాధ్యతగా వ్యవహరిస్తే అక్రమ కేసులు ఉండేవి కావు

## మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలి.సాధారణ కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్

ప్రజాభూమి, పులివెందుల




మున్సిపల్ కమిషనర్, అధికారులు బాధ్యతగా వ్యవహరించి ఉంటే నాపై, కౌన్సిలర్లపై అక్రమ కేసులు ఉండేవి కావని మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయ కౌన్సిల్ హాలులో మున్సిపల్ కమిషనర్ రాముడు అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ హాజరై మాట్లాడుతూ గతనెల 25వ తేదీన మున్సిపల్ కమిషనర్ రాముడు, డీఎస్పీ మురళీ నాయక్లకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. పట్టణం లోని వైఎస్సార్ విగ్రహాల చుట్టూ కట్టిన టీడీపీ జెండాలు, తోరణాలు తొలగించాలని చెప్పడం జరిగిందన్నారు.సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోగా కమిషనర్ మహానాడులో ఉన్నానని సీఐకి తెలపాలని, సీఐకి తెలిపితే ఆయన కమిషనర్ మీద చెప్పి రెస్పాండ్ కాకపో వడంతో అందుకు తామే టీడీపీ తోరణాలను మాత్రమే తొలగించామని, ఇదంతా ఒక కానిస్టేబుల్ సాక్ష్యంగా ఉన్నారన్నారు. కానిస్టేబుల్ వీడియో కూడా తీయడం జరిగిందన్నారు. మాపై అక్రమ కేసు బనాయించి మరుసటి రోజు రాత్రి 12గంట లకు వేముల పోలీస్టేషన్కు తీసుకెళ్లి కౌన్సిలర్లను కులాల పేరుతో దూషించి గొడ్డును బాదినట్లు బాది చిత్రహింసలకు గురి చేశారన్నారు.బట్టలు ఊడదీసి ఫొటోలు తీసి ఈ విదంగా నాకు తెలిసి కౌన్సిలర్లపై పోలీసులు ఇలా చేసి ఉండరన్నారు. వేముల పోలీస్ స్టేషన్ నుండి ఎడమ వైపు వాహనంలో తీసుకెళ్లడంపై కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి స్పందించడంతో కౌన్సిలర్లను జమ్మలమడుగు తీసుకెళ్లడంపై కడప ఎంపీ వైఎస్ అవినాష్రెడ్డి స్పందించడంతో కౌన్సిలర్లను జమ్మలమడుగు మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచగా జరిగిన విషయాన్ని వివరించడం జరిగిందన్నారు. దీంతో ప్రభుత్వాసుపత్రికి తీసుకొచ్చి ఎలాంటి గాయాలు లేవని స్టేట్మెంట్ తీసుకోవడం జరిగిందన్నారు. కౌన్సిలర్ పార్నపల్లె కిశోర్ అక్రమ కేసుపై హైకోర్టును ఆశ్రయించడంతో హైకోర్టు కర్నూలు ప్రభుత్వాసుప త్రిలో మళ్లీ వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశిం చిందన్నారు. ఆ రిపోర్ట్ రావాల్సి ఉందన్నారు. మమ్ములను 22 రోజులపాటు సబ్ జైలులో అక్రమంగా పెట్టడం జరిగిందన్నారు. ఇలాంటి వారిపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడంలే దన్నారు. రౌడీలను చూసినట్లు చూడటం చాలా బాధాకరమన్నారు. అధికారులపై చర్యలు తీసుకో వాలని కౌన్సిల్ తీర్మానించడం జరిగిందన్నారు. ఎటువంటి ఆయుదాలు లేకపోయినా నాతోపాటు మరో 15 మందిపై అటెంట్ మర్డర్ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. దీనిపై అధికారులు బాధ్యతగా వ్యవహరించి ఉంటే అక్రమ కేసులు ఉండేవి కాదన్నారు. అదేవిధంగా 10రోజుల క్రితం రింగ్ రోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి మైనర్ బాలురు పాలాభిషేకం చేసి శుభ్రం చేస్తుంటే వారిపై కూడా విచక్షణారహితంగా అటెంట్ మర్డర్ కేసు పెట్టడం జరిగిందన్నారు. ఇప్పటికి కూడా మున్సిపల్ అధికారులు పట్టణంలో అక్కడకక్కడా టీడీపీ కటౌట్లు అడ్డుగా ఉన్నా వాటిని ఇంతవరకు తొలగించలేదన్నారు. అదే మన పార్టీ జెండాలు ఏవి ఉన్నా మూడు రోజుల్లో శ్రద్ధగా తీసేస్తున్నార న్నారు. అధికారులందరూ,పోలీసులు సమన్వయం తో పనిచేస్తే ఎలాంటి అక్రమ కేసులు ఉండవన్నా రు. సమస్యలపై తక్షణమే స్పందించాలి.

# దివ్యాంగులకు దశాదిశానిర్దేశం చూపిన దార్శనికురాలు హెలెన్ కెల్లర్: రూరల్ సి ఐ ఎన్.వెంకటరమణ

ప్రజాభూమి, పులివెందుల



బధిర వికలాంగుల ఆశాజ్యోతి హెలెన్ కెల్లర్ 145 వ జయంతిని పురస్కరించుకుని, పట్టణంలోని ముద్దనూరురోడ్డులోఉన్న వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెష నల్స్ అసోసియేషన్ (అవోపా) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రూరల్ సి ఐ ఎన్ వెంకట రమణ,అవోపా సభ్యులతో కలిసి హెలెన్ కెల్లర్ చిత్రపటానికి పూల మాలవేసి ఘననివాళులు అర్పించి, హెలెన్ జన్మదిన కేక్ కట్ చేసి దివ్యా%శీ%గులకు పంపిణీ చేశారు.అనంతరం పులివెందుల డిఎస్పి మురళి నాయక్ ఆర్థిక సహకారంతో అందజేసిన దుస్తుల ను 30 మంది వికలాంగులకు పంపిణీ చేశారు. అదేవిధంగా అవోపా సేవాసంస్థ వారు అందజేసిన వాటర్ క్యాన్లను 20 మంది దివ్యాంగులకు సీఐ చేతుల మీదుగా పంపిణీ చేశారు.బధిర దివ్యాం గుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగులకు చేయూతనిచ్చిన డిఎస్పి మురళినాయక్, అవోపా సంస్థ సభ్యులను వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డా" ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి అభినం దనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అవోపా రాష్ట్ర కార్యదర్శి మేడా సాయిబాబా, పులివెందుల శాఖ అధ్యక్షులు మేడ దినేష్ గుప్తా, వాసవి క్లబ్ అధ్యక్షులు రొట్టెల వినోద్ కుమార్, అవోపా కార్యవర్గ సభ్యులు సత్యసాయి సుబ్రహ్మణ్యం, పద్మనాభయ్య, ఉమామహేష్ హరిబాబు, ఆర్. సుబ్రహ్మణం, ఆర్. వెంకటసుబ్బయ్య, శీలం సునీల్ కుమార్ పాల్గొన్నారు.

# పాఠశాలకు వెండి వినాయక విగ్రహం బహుకరణ

ప్రజాభూమి, పులివెందుల(సింహాద్రిపురం)



పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండ లం హిమకుంట్ల సాకం స్నేహిత 2024 జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల ఎస్ ఎస్ సి 2024 బ్యాచ్ మంచి మార్కులతో ఎస్ఎస్ సి పూర్తి చేసుకున్న సాకం స్నేహిత పాఠశాల కు వెండి విఘ్నేశ్వర స్వామి (వినాయకుని ) ప్రతిమను శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కు, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లా దుతూ అమ్మాయి తల్లిదండ్రులు సాకం కమలనాథ్ రెడ్డి, సాకం సుజాత లు గతంలో కూడా పాఠశాల అభివృద్ధికి ఎంతో సహకారం అందించారు అన్నా రు. అందిస్తూ ఉన్నారు అన్నారు. హిమకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా బుద్ధులు నేర్చు కొన్న విద్యార్థులు అందరు ఇలాంటి సామాజిక బాధ్యత కలిగి ఉండాలని వారు అన్నారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజే శారు. అంతకుముందుగా వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు వారు నిర్వహించారు.

# నమ్మకాన్ని ఒమ్ముచేయకుండా పనిచేయాలి

## బీసీ సంక్షేమ బాలురవసతిగృహాన్ని ప్రారంభించిన సంక్షేమ శాఖ అధికారిని

ప్రజాభూమి, పులివెందుల(సింహాద్రిపురం)



పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండ లం హిమకుంట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన బీసీ సంక్షేమ బాలుర వసతి గృహాన్ని, బీసీ సంక్షేమ శాఖ అధికారిని జ్యోతి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి లు రిబ్బన్ కట్ చేసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయ సకారాలు అందించారన్నారు.హిమకుంట్ల గ్రామాన్ని తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందించా లన్నారు.పిల్లలు బాగా చదువుకొని హాస్టల్ కు మంచి పేరు తీసుకు రావాల న్నారు. అనంతరం బీసీ సంక్షేమ శాఖ అధి కారిని జ్యోతి తో కలిసి మొక్కలు నాటే కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డ్రాగన్ ఫ్రూట్ పంటతో అధిక ఆదాయం రైతు కళ్ళల్లో ఆనందం

ప్రజా భూమి ఒంటిమిట్ట:



సిద్ధవటం డ్రాగన్ ఫ్రూట్ పంట సాగుతో అధిక లాభాలు పొందవచ్చునని రైతు మన్యం నాగార్జున నాయుడు తెలిపారు. శు క్రవారం మన్యం నాగార్జున నాయుడు అనే రైతు మాట్లాడుతూ సిద్ధవటం మండలంలోని జ్యోతి గ్రామపంచాయతీ గొల్లపల్లిలో 2023 మార్చి 23వ తేదిన 2.50 ఎకరాలలో 13 లక్షల వ్యయంతో డ్రాగన్ ఫ్రూట్ పంటను సాగు చేశానన్నాడు. కర్ణాటక రాష్ట్రం నుంచి జంబో సీడ్స్ తెప్పించి నాటగా మొదటి ఏడాది 5.50 టన్నులు పంటకు దాదాపు 6 లక్షలు ఆదాయం వచ్చిందని ఈ ఏడాది 12 టన్నుల మేర పంట చేతికి అందే అవకాశం ఉందన్నారు. 12 టన్నులకు దాదాపు 15 లక్షల ఆదాయం వస్తుందని ఆశిస్తున్నామన్నారు. డ్రాగన్ ఫ్రూట్ మార్కెట్ లో 100 నుంచి 120 రూపాయలు మేర ధర ఉందన్నారు. రసాయన ఎరువులు తగ్గించి ముడి ఎరువులు వాడడం వల్ల డ్రాగన్ ఫ్రూట్ చెట్టు, కాయలు బాగుంటాయన్నారు. ఏప్రిల్, మే నెలల్లో ఎరువులు వాడాలని, మళ్ళీ నవంబర్, డిసెంబర్ నెలలో ఎరువులు వేయడం వల్ల చెట్లు బాగుండి కాయల ఉత్పత్తి బాగుంటుందన్నారు. డ్రాగన్ ఫ్రూట్ పంట సాగుకు ఒక ఏడాది అధిక ఖర్చు ఉంటుందని ఆ తర్వాత అధిక అదాయాలు పొందవచ్చునన్నారు. ఇక్కడ సాగు చేసిన డ్రాగన్ ఫ్రూట్ బాగుండడంతో కర్ణాటక రాష్ట్రం బీజాపూర్ నుంచి తనకు ఆర్డర్ వచ్చిందని పొలం వద్దే డబ్బులు చెల్లించి వారు తీసుకెళ్తారన్నారు. రైతులు డ్రాగన్ ఫ్రూట్ సాగుచేస్తే అధిక ఆదాయం పొందవచ్చునని నాకు ఆనందంగా ఉందనిఆయన తెలిపారు.ఈ విషయమై ఉద్యాన శాఖ అధికారి భరత్ వివరణ కోరగా రైతులకు డ్రాగన్ ఫ్రూట్స్, అంజూర పండ్ల తోటలు పండించిన వల్ల రైతులకు లాభసాటిగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇటువంటి పంటలను ప్రోత్సహిస్తుందని ఇటువంటి పంటలకు సబ్సిడీ కూడా మంజూరు చేస్తామని సాధారణ పంటలు మామిడి అరటి పెంపకాలే కాకుండా ఇలాంటి తోటలు పండించడం వల్ల రైతు దిగుబడి ఆదాయం పెరుగుతుంది అన్నారు.

# సరస్వతి దేవికి వెండి వస్తువులు సమర్పించిన భక్తుడు

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలో వెలసిన శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి దేవస్థానంలో వెలసిన శ్రీ సరస్వతి దేవికి పుల్లగూర గోవిందనాథ చటర్జీ ధర్మపత్నీ నాగవేనమ్మ వెండి ఆభరణాలు సమర్పించారని ఆలయ అర్చకులు శేషగిరి రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో శుక్రవారం రూ.లక్ష విలువ చేసే వెండి హస్తాలు, కర్ణాలు, బొట్టు, కళ్లు భక్తుడు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ అర్చకులు శేషగిరిరావు, ఆలయ ప్రతినిధి సాంబశివుడు కు అందజేశారు. వేద మంత్రోచ్ఛారణతో శ్రీ సరస్వతి దేవికి అభిషేకం, కుంకుమార్చన, అష్టోత్తరా పూజ చేయించారు. ఉభయదారులు సమర్పించిన పట్టుచీరతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. సమర్పించార అనంతరం ఒడిబియ్యం పోశారు. వారి కుటుంబ సభ్యులు గోపాల్, సుప్రజ, నాగేశ్వరరావు, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు వారిని దుశ్శాలువతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# డాక్టరేట్ పొందిన బాల్కొండ గంగాధర్ ను సత్కరించిన అధ్యాపక బృందం

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర అధ్యాపకుడు డాక్టరేట్ పొందిన సందర్భంగా కళాశాల స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించినట్లు స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగేంద్ర, డాక్టర్ సతీష్, డాక్టర్ రామకృష్ణ, షఫీద్దీన్, డాక్టర్ నాగలక్ష్మి దేవి, మాధవరావు, డాక్టర్ ఓబుల్ రెడ్డి, అరవింద్, కిరణ్ మై లు అభినందనలు తెలిపారు.

## మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి డాక్టర్ ఎం నిరంజన్ బాబు




ప్రజాభూమి, రామచంద్రపురం

యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సెవెన్ హిల్స్ ఫారసీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. నిరంజన్ బాబు తెలిపారు. గురువారం రామచంద్రపురం మండలం వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కణశాల ప్రాంగణంలో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వల్ల 'కలిగే" దుష్పరిణామాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పరిపాలన డైరెక్టర్ లక్ష్మయ్య, వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్నరాజు, పరీక్షల నియంత్రణ అధికారి సతీష్ కుమార్, బోధన పిబ్బంది మరియి విద్యార్థిని విద్యార్థుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకం వల్ల యువత భవిత అంధకారం అవుతుందని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్నరాజు మాట్లాడుతూ మత్తు పదార్థాలు అనేక అనర్థాలకు మూలమని ప్రసంగించారు .

## ఎమ్మెల్యే కందులకు. కృతజ్ఞతలు తెలియజే సిన బిజెపి. ఓ బి సి సెల్ అధ్యక్షులు



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం బాలికల వసతి గృహం ఏర్పాటుకు ఎన్నో వ్యయ ప్రయాసలు గూర్చి కృషిచేసి అనుమతి మంజూరు చేయించిన మార్కాపురం శాసనసభ్యులు ( కందుల నారాయణరెడ్డికి ప్రకాశం జిల్లా బిజెపి ఓబీసీ సెల్ అధ్యక్షులు తానికొండ సురేష్ యాదవ్ అభినందనలు తెలియజేశారు. శుక్రవారం జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షులు బొంతల కృష్ణ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సురేష్ యాదవ్ మాట్లాడారు. అనేక సంవత్సరాలుగా మార్కాపురం ప్రాంత బీసీ బాలికలు ఉన్నత పాఠశాల స్థాయిలో వసతి గృహం లేని కారణంగా ఐదవ తరగతి తరువాత విద్యాభ్యాసాన్ని ఆపివేస్తున్నటువంటి దుర్భర పరిస్థితుల్లో అనేక ప్రయత్నాలు అనంతరం ప్రతి సంవత్సరం డ్రాపోర్ట్స్ గా మిగిలిపోతున్న సుమారు 15 మంది బాలికల విద్యాభివృద్ధికి సహకరించిన కూటమి ప్రభుత్వ శాసనసభ్యులు మరియు ఇతరులు అందరికీ కూడా ధన్యవాదాలు తెలియజేశారు. ప్రస్తుతం అనుమతి మంజూరు యించిన బాలికల హాస్టల్ను ఈ విద్యా సంవత్సరం నుండి ఏదేని ప్రైవేటు బిల్డింగ్ లో ప్రారంభించి ఆడపిల్లల చదువుకు సహకరించాలని వచ్చే విద్యా సంవత్సరానికి శాశ్వత భవనంలో బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు అయ్యేలా చూడాలని మార్కాపురం శాసనసభ్యుల వారిని కోరడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బొంతల కృష్ణ ,భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి ఎం చిన్నయ్య ఓబీసీ మోర్చా రాష్ట్ర ఐటీ వింగ్ కన్వీనర్ కోటపాటి రాజా శ్రీకాంత్ పాల్గొన్నారు.

## సొంత నిధులతో పారిశుద్ధ్య పనులు చేయిస్తున్న టిడిపి నాయకులు



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం రూరల్, మండలంలోని బోడపాడు గ్రామంలో ప్రభుత్వ పాఠశాల వద్ద పారిశుద్ధ్యం అధ్వానంగా ఉండటంతో గ్రామ టిడిపి నాయకులు బొగ్గు శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సొంత నిధులతో జెసిబి ని ఏర్పాటు చేయించి పనులను ప్రారంభించారు. గ్రామంలోని మురికి నీరు అంతా పాఠశాల సమీపంలో నిల్వ ఉండటంతో విద్యార్థులు అసౌకర్యానికి గురువుతున్నారు. పరిస్థితిని గమనించిన టిడిపి నాయకులు సొంత నిధులు వెచ్చించి జెసిబి ఏర్పాటు చేయించి మురికి నీరు పరిశుభ్రమయ్యే మార్గాన్ని జెసిబి తో చేయించారు. పాఠశాలకు వెళ్లే రోడ్డు మార్గం లో మురికి నీరు నిల్వ ఉండి రహదారికి అడ్డంగా ఉండటంతో మురికి నీరు వెళ్లేందుకు గొట్టాన్ని ఏర్పాటు చేయించారు. దీంతో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు, పరిసర ప్రాంత గ్రామస్తులు టిడిపి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ లోకి దూరిన పాము ను పట్టుకున్న స్నేక్ క్యాచ్ నిరంజన్



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం పట్టణ శివారులోని ఆగి ఉన్న ట్రాక్టర్లోకి పాము దూరింది. ఇది గమనించిన ట్రాక్టర్ డ్రైవర్ దానిని బయటకు తోలే ప్రయత్నం చేశాడు. కానీ అది ఎంతసేపటికి బయటకు రాలేదు దీంతో స్నేక్ క్యాచ్ టీం సభ్యుడు నిరంజన్ కి సమాచారం ఇచ్చాడు హుటాహుటిన నిరంజన్ వచ్చి ట్రాక్టర్ బ్యానెట్ ఓపెన్ చేసి కొంతసేపు కృషి చేసిన తర్వాత దానిని బయటకు తీశాడు. నిరంజన్ మాట్లాడుతూ ఎక్కడైనా పాములు కనిపిస్తే వాటిని చంపొద్దు అని మాకు సమాచారం ఇస్తే వాటిని పట్టుకొని అటవీ ప్రాంతంలో వదిలేస్తామని తెలియజేశారు.

## శ్రీలక్ష్మి వారాహి దేవి అలంకరణలో భక్తులకు కటాక్షం



ప్రజాభూమి, రామచంద్రాపురం

రామచంద్రపురం మండలం రాయలచెరువు కట్ట సమీపాన వెలసియున్న శ్రీ శక్తి పీఠం నందు శుక్రవారం శ్రీ వారాహీ దేవి నవరాత్రుల ఉత్సవాలు, కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. రెండవ రోజు శ్రీ లక్ష్మీవారాహీ దేవి రూపములో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు మరియు హెూమాలు నిర్వహించారు. శ్రీ లక్ష్మీవారాహీ దేవికి దర్బారు సేవ నిర్వహించారు. రెండవ రోజు 8000 మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు.

## శ్రీ పద్మావతీ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఎన్.బి.ఏ ఇన్స్పెక్షన్



ప్రజాభూమి, చంద్రగిరి: (తిరుపతి)

తిరుమల తిరుపతి దేవస్థానములు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ పద్మావతీ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం నేషనల్ బోర్డు అక్రిడిటేషన్ (ఎన్.బి.ఏ) ప్రతినిధులు ఇన్స్పెక్షన్ నిర్వహించారు. కళాశాలలో ఎన్.బి.ఏ పునరుద్దరణకు న్యూఢిల్లీ నుండి ఎన్.బి.ఏ నిపుణుల బృందం కళాశాలలో ప్రయోగశాలలు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది వివరాలు, రికార్డులు, తదితర మౌళిక సదుపాయాలను పరిశీలించారు. కళాశాలలో బోధన, ల్యాబ్స్, లైబ్రరీ, బోధన తదితర అంశాలపై విద్యార్థుల నుండి ఫీడ్ బ్యాక్ సేకరించారు. గతంలో శ్రీ పద్మావతీ మహిళా పాలిటెక్నిక్ కళాశాలకు మూడేళ్ల పాటు ఎన్.బి.ఏ అనుమతి లభించింది. గడవు ముగియ నుండడంతో ఎన్.బి.ఏ ప్రతినిధులు పాలిటెక్నిక్ కళాశాలలో ఇన్స్పెక్షన్ నిర్వహించారు. ఈ ఎన్.బి.ఏ ఇన్స్పెక్షన్ కు సహకరించిన టిటిడి మేనేజ్మెంట్ కు, టిటిడి విద్యాశాఖాధికారికి, కళాశాల బృందానికి ప్రిన్సిపాల్ డా. ఎం. పద్మావతమ్మ ధన్యవాదాలు తెలియజేశారు.

## మేముసైతం.. చెవిరెడ్డి కోసం..!అక్రమ అరెస్టులతో రాజ్యాంగ ఉల్లంఘనలు

### రామచంద్రాపురం కూడలిలో నల్ల జెండాలతో నిరసన

ప్రజా భూమి ,రామచంద్రపురం



'మేముసైతం చెవిరెడ్డి అక్రమ అరెస్టును నిరసిస్తున్నాం.. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు.. అందులో భాగమే చెవిరెడ్డిని లిక్కర్ స్కాం కేసులో ఇరికించడం.. ఆయననే కాదు.. ఆయన బిడ్డను కూడా అందులో కలపడం దుర్మార్గం.. ఇంతకన్నా నీచమైన పని మరొకటి ఉండదు.. అక్రమ అరెస్టులతో రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్న కూటమి ప్రభుత్వం కూలిపోక తప్పదు.. చెవిరెడ్డిని, ఆయన బిడ్డను తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపాలని పన్నుతున్న కుట్రలు చాలా కాలం నిలబడవు.. చెవిరెడ్డితో పాటు ఆయన కుటుంబానికి మేమంతా అండగా ఉంటాం.. రెట్టింపు ఉత్సాహంతో పార్టీని ముందుకు నడిపిస్తాం.. వచ్చే ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా చేసుకుని మీ కథ తేలుస్తామని హెచ్చరిస్తున్నాం.." అంటూ వైఎస్ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. రామచంద్రాపురం మండలి కూడలి వద్దనున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన పార్టీ నేతలు, కార్యకర్తలు మీరు రాసిన రాజ్యాంగం మరుగునపెట్టి వారు తెచ్చుకున్న రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ అమాయకులను జైలు పాలు చేస్తున్నారు..అంతకు ముందు పార్టీ జెండాలతో పాటు నల్ల జెండాలను చేత బట్టుకున్న పార్టీ శ్రేణులు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేస్తూ, చెవిరెడ్డి అక్రమ అరెస్టును నిరసిస్తూ కొంత దూరం ర్యాలీ చేశారు. అనంతరం పలువురు పార్టీ నేతలు మీడియాతో మాట్లాడుతూ చంద్రగిరి ప్రజలు అందరికీ చెవిరెడ్డి ఏమిటి..? ఆయన కుటుంబ పరిస్థితులు ఏమిటి..? ఆయన ప్రజలకు చేసిన సేవలు ఎంత..? అన్న విషయాలు తెలుసనన్నారు. కూటమి ప్రభుత్వం కక్ష కట్టి చెవిరెడ్డితో పాటు ఆయన కుటుంబంపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపుతోందని, ఇప్పుడు తప్పుడు కేసులు పెడుతున్న అధికారులు, పెట్టిస్తున్న నాయకులు భవిష్యత్తులో అంతకు అంత అనుభవించడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. చెవిరెడ్డి వంటి ప్రజల మనిషిని జైలు పాలు చేసిన వీరికి పాలించే అర్హత లేదన్నారు. పోలీసులు కూడా కూటమి పెద్దలు చెప్పినట్టల్లా ఆడుతున్నారని, చట్టాన్ని న్యాయాన్ని పరిరక్షించడం ఎప్పుడో మరచిపోయారన్నారు. గత ఏడాది కాలంగా ఏపీలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఎక్కడా అమలు కావడం లేదన్నారు. నారా లోకేష్ రాసిన రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తుండటం వల్ల ప్రజాస్వామ్యం కనబడకుండా పోయిందన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం, చెవిరెడ్డిని అక్రమ కేసుల్లో నుంచి త్వరగా బయటకు తీసుకురావడం కోసం నిరతరం పోరాడుతామన్నారు. కూటమి ప్రభుత్వం చెవిరెడ్డికి, ఆయన కుటుంబానికి చేసిన ద్రోహాన్ని చంద్రగిరి నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ తెలియపరుస్తామన్నారు. చెవిరెడ్డి కుటుంబంకు తాము తోడుగా నిలబడతామని, తప్పులు చేస్తున్న పోలీసులు సైతం ఒక్కసారి ఆలోచించు కోవాలన్నారు. చెవిరెడ్డికి, ఆయన కుమారుడు మోహిత్‌రెడ్డికి సంబంధం లేని కేసుల్లో అరెస్టులు చేస్తూ ఇబ్బందులకు గురిచేయడం అన్యాయమన్నారు. ఈ నిరసన ర్యాలీలో రామచంద్రపురం, చంద్రగిరి, పాకాల, చిన్నగొట్టిగల్లు, ఎర్రావారిపాళెం, తిరుపతి రూరల్ మండలాల నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమ్మగారిపల్లిలో ఆర్.ఓ ప్లాంట్ ను ప్రారంభించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని..!

ప్రజాభూమి ,చంద్రగిరి:



చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం కే.వడ్డేపల్లి పంచాయతీ అమ్మగారిపల్లిలో ఆర్.ఓ ప్లాంట్ ను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా,స్థానిక నాయకుల సమక్షంలో శుక్రవారం ప్రారంభించారు.గ్రామానికివిచ్చేసినఎమ్మెల్యే పులివర్తి నాని' కి స్థానిక నాయకులు,మహిళలు,గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.ఆర్.ఓ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాకాల జడ్పిటిసి నంగా పద్మజాబాబు రెడ్డి,టిడిపి మండలాధ్యక్షుడు నాగరాజునాయుడు, సీనియర్ నాయకులు నంగా బాబు రెడ్డి,వైస్ ఎంపీపీ చెన్నకేశవ రెడ్డి,బొల్లినేని మహేష్ కుమార్,టిడిపి చంద్రగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణమనేని సావిత్రి,సర్పంచ్ వరలక్ష్మి లుపాల్గొన్నారు. అనంతరం గ్రామంలో వెలసిన గంగమ్మతల్లి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకే.వడ్డేపల్లి పంచాయతీలోని ప్రజలకు మంచి నీరు అందించాలని దృఢ సంకల్పంతో వాటర్ ప్లాంట్ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు.ఎన్.ఆర్.జి.ఎస్ నిధులతో సుమారు 8లక్షల 50 వేల రూపాయలతో నూతన వాటర్ ప్లాంట్శిలాఫలకాన్ని ఆవిష్కరించి,రిబ్బన్ కట్ చేసి,మోటార్ స్విచ్ ఆన్ చేసి తాగునీరు ను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శశిరేఖ,ఏ.ఓ రవిచంద్ర,వివిధ శాఖల అధికారులు,సచివాలయ సిబ్బంది,టిడిపి నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## కోలాహలంగా జగన్నాథ రథయాత్ర -తరలివచ్చిన భక్తులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) ఆధ్వర్యంలో శుక్రవారం కోలాహలంగా జగన్నాథ రథయాత్ర జరిగింది. పట్టణ, పరిసర ప్రాంతాలకు చెందిన వేలాది మంది భక్తులు రథయాత్రలో పాల్గొన్నారు. ముద్దిరెడ్డిపల్లి చౌడేశ్వరి కళ్యాణ మండపం నుండి ప్రారంభమైన రథయాత్ర ముద్దిరెడ్డిపల్లి పురవీధులతోపాటు తెలుగు తల్లి సర్కిల్, ఆర్టీసీ బస్టాండ్, సద్భావన సర్కిల్, రైల్వే రోడ్డు మీదుగా వాసవీ ధర్మశాల వరకు కొనసాగింది. రథం ముందు మహిళలు రంగురంగుల రంగవల్లికలు వేయగా రథయాత్ర లో భక్తులు హరే రామ హరే కృష్ణ అంటూ భక్తి గీతాలు ఆలాపిస్తూ ముందుకు కదిలారు. రథంపై శ్రీకృష్ణ



విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. సాయంత్రం వాసవీ ధర్మశాలలో ప్రత్యేక భజనలు నిర్వహించారు. అనంతరం తులసి పూజ నిర్వహించి జగన్నాథ లీల ప్రవచనాలను భక్తులకు వినిపించారు. మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ,ప్రసాద వినియోగం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా మాధవ ప్రభు, మంచాల మారుతి, పామిశెట్టి శేఖర్, కేతా వెంకటేష్, నామా రవి మోహన్ రాజ్, బండారు కిషోర్, మేస్త్రి గంగప్ప, నామ సంకీర్తన దాస్, చలపతి, డీసీ రఘునాథ్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఐరన్ బ్రిడ్జికి మరమ్మతులు చేయించి ఆదుకోండి -చౌడేశ్వరి కాలనీవాసుల వేడుకోలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మున్సిపల్ పరిధిలోని చౌడేశ్వరి కాలనీ గతంలో ఐరన్ బ్రిడ్జి ఏర్పాటు చేశారని, ప్రస్తుతం ఆ బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకున్నట్లు స్థానికుల పేర్కొన్నారు. ఈ ఐరన్ బ్రిడ్జి ద్వారా చౌడేశ్వరి కాలనీ నుండి దీప్తి స్కూల్, వేళాంగిణి మాత స్కూల్, మనస్వి స్కూల్, మేళాపురం వాసులు రాకపోకలు సాగించేందుకు ఎంతో అనువుగా ఉండేదన్నారు.

ప్రస్తుతం ఈ బ్రిడ్జి దారి పొడవునా తుప్పు పట్టి దెబ్బతినిందని వాపోయారు. గత మూడు నెలల క్రితం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో సైతం ఇదే అంశంపై అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు స్థానికులు తెలిపారు. త్వరితగతిన



సమస్యను పరిష్కరిస్తామని చెప్పిన అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు.

ఏదైనా ప్రమాదం జరిగితే తప్ప అధికారులు స్పందించరేమోనని స్థానికులు వాపోతున్నారు. పెద్ద ప్రమాదం జరగక ముందే మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకొని తుప్పు పట్టిన ఐరన్ బ్రిడ్జికి మరమ్మతులు చేయించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## శ్రీ బాలభద్ర సుభద్ర సమేత శ్రీ జగన్నాథ స్వామి వార్ల వార్షికోత్సవం

ప్రజాభూమి మార్కాపురం





మార్కాపురం మండలం రాయవరంలోవెలసినవెలసినటువంటి అతి పురాతనమైన శ్రీ బాల భద్ర సుభద్ర సమేత జగన్నాథ స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవం అంగరంగ వైభవంగా ప్రధానఅర్చకుడు పురుషోత్తమాచారి ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. తెల్లవారుజాము మూడు గంటలకు స్వామి వారిప్రత్యేకఅలంకారముతో పూజా కార్యక్రమాలు హెూమాలు నిర్వహించారు అనంతరం భక్తులకు అల్పాహారము మధ్యాహ్నం భక్తులకు భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారుస్వామివారి స్థల పురాణ విశేషం 1950వ సంవత్సరంలోశాసనాల గాలయ్య దాసు వారి కుమారులు శాసనాల వారి ధర్మ పత్రం సుబ్బా రత్నమ్మ వారిచే నిర్మించబడింది. అప్పటినుండి ప్రతి సంవత్సరం పూరి జగన్నాథం దేవస్థానంలో ఏ విధంగా అయితే కార్యక్రమాలు నిర్వహిస్తారో అదేవిధంగా నిర్వహిస్తామనిజగన్నాథం తెలిపారు సాయంత్రం నాలుగు గంటల నుండిశ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానం కోలాట భజనలు గుంటక వనజాక్షి వారి సారథ్యంలో నిర్వహించారు అనంతరం స్వామివారు నగర ఉత్సవ కార్యక్రమంలో జరుగుతుందిఈ కార్యక్రమం పాల్గొన్నవారు దేవుండ్ల చిన్న ఏడుకొండలు దేవుండ్ల వెంకటరామయ్య. దేవుండ్ల సుబ్బయ్యఅడ్వకేట్ కృష్ణారావు దేవుండ్ల ఏడుకొండలు పాల్గొన్నారు

## గ్రామ సచివాలయాలలో సర్వర్ ప్రాబ్లమ్ లేకుండా చూడండి

### - ఆమ్ఆద్మి పార్టీ జిల్లా కో ఆర్డినేటర్ రహమతుల్లా

ప్రజాభూమి, వేంపల్లె



గ్రామ సచివాలయాల్లో సర్వర్ ప్రాబ్లమ్ వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆమ్ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లా, కో కన్వీనర్ దాదాపీర్ లు పేర్కొన్నారు. ఈ మేరకు వారు ఆమ్ఆద్మీ పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం తహశీల్దార్ హరినాద్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. సర్వర్ డౌన్ కావడంతో బయోమెట్రిక్, ప్రభుత్వ రేషన్ బియ్యం పంపిణి తదితర అంశాలపైన వారు తహశీల్దార్ దృష్టికి తీసుకొచ్చామన్నారు. గ్రామ సచివాలయలలో వయసు పైపడిన వారికి వేలి ముద్రలు పడని కారణంగా వారి కోసం ఐ బైయోమెట్రిక్ విధానాని ఆన్లైన్ పొందుపరిచే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలని వారు కోరారు. రేషన్ దుకాణాల ద్వారా బియ్యం సక్రమంగా పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ ను వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్ మండలం సభ్యులు గౌస్, షఫీ భాయ్, అహమద్, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR.RNI NO:APTEL/2023/90641, Cell :9110780469/ 9502116677